




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం 21, మార్చి 2026


# నేడే ఈద్-ఉల్-ఫితర్

## ముస్లింలకు పవిత్రమాసం రంజాన్



2 లో..

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** మనిషి జీవితంలో ఆనంద సమయాలు చాలా ఉంటాయి , వాటిలో పండుగలు ప్రధానమైనవి. ఇవి అనాదిగా చలామణిలో ఉన్నవే. అయితే ముస్లింలు జరుపుకునే పండుగలు రెండు. ఒకటి ఈదుల్ ఫిత్ర్, ఈదుల్ అజహా.ఈదుల్ ఫిత్ర్ పండుగకు రమజాన్ నెలతో సంబంధం ఉండటంతో అదే పేరుతో రమజాన్ పండుగగా ప్రసిద్ధిగాంచింది. నిజానికి రమజాన్ అనేది సంవత్సరంలోని 12 నెలల్లో, తొమ్మిదో నెల పేరు.నెల మొత్తం ఉపవాసాలు పాటిస్తూ ఖురాన్ పటిస్తూ,ధర్మబద్ధంగా జీవితాన్ని గడుపుతూ,దానధర్మాలు చేస్తూ, జాగారాలు చేసుకుంటూ సాగే ఉపవాస దీక్ష షవ్వాలు నెలవంక దర్శనమిచ్చిన తర్వాత చేసే నమాజ్ తో ముగిస్తుంది. 'ఉపవాసాలన్నీ పూర్తి చేసి విరమిస్తారు ఆరోజు వారికి పండుగరోజు ఈదుల్ ఫిత్ర్ అవుతుంది.

## బాలల సదనంలో సంరక్షణ, ఆరోగ్య సేవలు సమగ్రంగా నిర్వహించాలి.

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పిల్లలకు మౌళిక సదుపాయాలతో పాటు నాణ్యమైన పోషకాహారం అందించాలి
- స్థానిక బాల సదనంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



2 లో..



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రభుత్వ సంరక్షణలో ఉన్న ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, ఆనందంగా ఎదగడం ప్రభుత్వ లక్ష్యమని, మంచి ఆరోగ్యం ఉన్నప్పుడే పిల్లలు చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

## కమిషనరేట్ పరిధిలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు



2 లో..

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)-** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం కమిషనరేట్ పరిధిలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఈద్గా ప్రాంతాల్లో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థనలు దృష్టిలో ఉంచుకొని శుక్రవారం నగరంలోని గోళ్లగూడెం ఈద్గా ప్రాంతాన్ని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తో కలసి పోలీస్ కమిషనర్ సందర్శించారు. ట్రాఫిక్, పార్కింగ్, భద్రతపై నిర్వహుకులతో పాటు అధికారులతో చర్చించారు.

# గోదావరి నదిలో ఐదుగురు బీటెక్ విద్యార్థులు గల్లంతు

-పరిధి మాది కాకపోయినా పనిచేస్తాం,
సహకారం అందిస్తాం అంటున్న భద్రాచలం పోలీస్ లు...
- గల్లంతైన ఐదుగురు యువకులలో ఇద్దరి మృతదేహాలు లభ్యం...
-చీకటి పడడంతో గాలింపు చర్యలు నిలిపివేసిన వైనం..
భద్రాచలానికి చెందిన చారు గుండ్ల శ్రీకర్..
-ఉయ్యూరికి చెందిన నవదీప్..
గోదావరి నదిలో గల్లంతైన ఐదుగురు యువకుల్లో ముగ్గురు యువకులను గుర్తించిన గజ ఈతగాండ్లు..
-లభ్యమైన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏరి యా ఆసుపత్రికి తరలింపు..



ఫైల్ ఫోటోలు



2 లో..

# నేడే ఈద్-ఉల్-ఫితర్



ప్రవక్త సల్లలాహు అలైహి వసల్లం. ఈద్ పండుగ అంటే కరుణామయుడైన అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలియజేయడం. ఆయన ప్రసాదించిన వరాలను గుర్తించి, ఆయన అనుగ్రహాల్ని తలుచుకొని విశ్వాసాన్ని స్థిరపరచుకోవటం ఇంకా ధర్మాన్ని బలపరచటం. పండుగ రోజున నిరుపేదలకు 'ఫిత్రా' దానం చెల్లించి పేదల్లో సంతోషాన్ని నింపటం విశ్వాసుల కర్తవ్యం. ఈద్ అనేది అల్లాహ్ తరపున బహుమతులను అందుకునే రోజు.

**-పండుగ రోజు నియమాలు**

పండుగ రోజు వేకువ జామనే నిద్రలేచి, కాల కృత్యాలు తీర్చుకొని, తలంటు స్నానం చేసి తప్పకుండా ఫజ్ర్ నమాజ్ చదవాలి. ఉన్న వాటిలో మంచి దుస్తులు ధరించాలి.

ఈద్గాకు వెళ్లే ముందు ఫిత్రా దానం చేయాలి. ఈదుగాకు వెళ్లే ముందు బేసి సంఖ్యలో ఖర్జూరాలు తినాలి. పండుగ నమాజును విశాలమైన ప్రదేశంలో ఈద్గాలో చేయడం మంచిది. ఈద్గాకు వెళ్లే దారిలో గట్టిగా తక్బీర్లు చదవాలి. "అల్లాహ్ అక్బర్, అల్లాహు అక్బర్, లాయిలాహ ఇల్లల్లాహు, వల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, వాలిల్లాహిల్ హందు.'

ఈద్గాకు ఒకదారి ద్వారా వెళ్లి, తిరిగి మరో దారి ద్వారా రావాలి. పండుగ రోజు తినటం, ఆనందించటం, అనుమతించబడింది. కానీ హద్దులు దాటకూడదు.

**-ఈద్ నమాజ్ ఎలా చేయాలి**

అందరూ ఈద్గాకు చేరుకున్న తర్వాత వరుస క్రమంలో బారులు తీరి నిలబడతారు. ఇమామ్ అగ్రభాగంలో నిలబడి ఆరు లేక 12 అదనపు తక్బీర్ల తో రెండు రకాతుల నమాజ్ చేయిస్తాడు. ప్రారంభంలో రెండు రకాతుల ఈద్ నమాజ్ సంకల్పం చేసుకున్న తర్వాత, మొదటి రకాతు నమాజ్ ప్రారంభంలో తక్బీర్ చెప్పాలి. తర్వాత ఇంకా 6 లేదా ఏడు తబీర్లు చెప్పాలి. హజ్రత్ ఆయేషా (ర) ఆధారంగా, ఈదుల్ ఫిత్ర్ , ఈదుల్ అజహా నమాజులో మొదటి రకాతుల్లో ఏడు తక్బీర్లు, రెండో రకాతులో ఐదు తక్బీర్లు ఉంటాయి. రుకూ తక్బీర్లు తప్ప. తర్వాత సూరే ఫాతిహా చదవాలి అదే రకాతులో సూరే ఖాఫ్ లేదా సూరే అలా చదవాలి. రెండో రకాతుకు నిలబడ్డప్పుడు అల్లాహు అక్బర్ చెప్పి పూర్తిగా నిలబడ్డ తర్వాత ఐదు తక్బీర్లు చెప్పాలి. తర్వాత సూరే ఫాతిహా చదివి తర్వాత సూరే ఖమర్ లేదా అల్ గాషియహ్ ప్రవక్త (స) చదివే వారు .ఇలా నమాజులోనే అన్ని సందర్భాల్లో వెనుక బారులు తీరిన భక్తులంతా ఇమామ్ ను అనుసరిస్తారు. తరువాత ఇమాం మెంబర్ (వేదిక) ఎక్కి ఖురాన్, హదీస్ వెలుగులో ప్రస్తుత పరిస్థితులను అన్వయిస్తూ సమాజానికి మార్గదర్శకం చేస్తాడు. చివరిగా దువా చేసి ఒకరినొకరు ఆలింగనాలు చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకుంటారు.

**-తఖబలల్లాహు మిన్న వమిన్కుం**

(అల్లాహ్ మా నుంచి మరియు మీ నుండి మన మంచి పనులు స్వీకరించు గాక).

ముస్లిం సోదరులందరూ తమ అపరాధాలు మన్నించమని, సన్మార్గంలో నడపమని, సమస్త మానవాళి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, వ్యాధులు, కరువు కాటకాలనుండి, దారిద్ర్యం నుండి తమను తమ దేశాన్ని యావత్ భూ ప్రపంచాన్ని రక్షించమని విశ్వ మానవాళినంతటిని కాపాడమని కడుదీనంగా అల్లాహ్ ను వేడుకుంటారు.

ఈ విధంగా ఈదుల్ ఫిత్ర్ పండుగ సమాజంలో ఒక చక్కని ప్రేమ పూరితమైన సామరస్య కుసుమాలను వికసింప చేస్తుంది. దైవభక్తిని, దైవభీతిని, బాధ్యతా భావాన్ని, జవాబుదారీతనాన్ని ఇంకా అనేక సుగుణాలను జనింప చేస్తుంది.

# బాలల సదనంలో సంరక్షణ, ఆరోగ్య సేవలు సమగ్రంగా నిర్వహించాలి




శుక్రవారం నగరంలోని ఎన్.ఎస్.పి. రోడ్‌లోని బాలల సదనాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలలో తిరుగుతూ పరిశుభ్రత, మౌళిక వసతులు, పడక గదులు, బాత్‌రూములు, త్రాగునీటి సదుపాయం, వంటగది నిర్వహణ, తదితర అంశాలను పరిశీలించారు. వంటగదిలో తయారవుతున్న ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా చూసి, పిల్లలకు అందిస్తున్న అల్పాహారం, భోజనం కామన్ మెనూ ప్రకారం సరైన ప్రమాణాలతో అందుతున్నాయా అని తెలుసుకున్నారు. అన్నం, కూరలు, పప్పు, సాంబారు, గుడ్లు, చికెన్ వంటి పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు.

పిల్లలతో నేరుగా ముచ్చటించిన కలెక్టర్, భోజనం రుచిగా ఉందా, సమయానికి అందిస్తున్నారా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లల అభిప్రాయాలను వినడం ద్వారా సేవల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

శిశు సంరక్షణ కేంద్రంలో ఉన్న చంటి పిల్లల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేకంగా ఆరా తీసిన కలెక్టర్, చంటి పిల్లలపై నిరంతర వైద్య పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి చిన్నారి ఆరోగ్యం, పోషణ, భద్రతపై సిబ్బంది పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. దత్తత ప్రక్రియలో పిల్లలను దత్తత తీసుకోవాలనుకునే వారి వివరాలను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, చట్ట పరమైన విధానాలను ఖచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ బాలల సదనాల్లో ఉన్న పిల్లలు మన కుటుంబ సభ్యుల్లాంటి వారని, వారికి అందించే ఆహారం పోషక విలువలతో కూడినదిగా, రుచికరంగా ఉండాలని అన్నారు. పరిశుభ్రత, ఆరోగ్య సేవలు, భద్రత అంశాల్లో ఎల్లప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బాలల సదనాల్లో ఉన్న ప్రతి చిన్నారి భవిష్యత్తు అమూల్యమైన సంపద అని వారి ఆరోగ్యం, పోషణ, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం సిబ్బంది ముఖ్య బాధ్యతగా వ్యవరించాలని తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పోషక విలువలు సమృద్ధిగా ఉండేలా ప్రణాళికా బద్ధంగా ఉండాలని, సమయానికి వైద్య పరీక్షలు అందేలాగా చర్యలు చేపట్టాలని అన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌళిక సదుపాయాలు, పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ, అవసరమైన సేవలు తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంచే విధంగా విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు.

దత్తత ప్రక్రియలో పారదర్శకత అత్యంత ముఖ్యమని, అర్హత కలిగిన కుటుంబాలకు మాత్రమే చట్టపరమైన విధానాల ప్రకారం పిల్లలను దత్తత ఇవ్వాలని, ప్రతి దశలో బాలల హితం ప్రాధాన్యంగా ఉండే విధంగ బాలల సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత, జిల్లా శిశు సంరక్షణ అధికారిణి విష్ణు వందన, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# గోదావరి నదిలో ఐదుగురు బీటెక్ విద్యార్థులు గల్లంతు





భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ ):-- బీటెక్ చదువుతున్న ఐదుగురు విద్యార్థులు భద్రాచలం సరిహద్దు ఆంధ్ర కొల్లుగూడెం గ్రామ సమీపాన గోదావరిలో గల్లంతయిన సంఘటన శుక్రవారం పలువురుని కంటతడి పెట్టించింది... వివరాల్లోకి వెళితే.. ఆంధ్ర ప్రదేశ్ ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం వేలేరు వెంకటాపురం సరిహద్దు ప్రాంతలో చోటు చేసుకున్న ఈ సంఘటన కి సంబంధించి ఉదయశీ నుంచి ఆంధ్ర పోలీసులకు సహకారంగా భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.. ఆంధ్ర పోలీసులతోపాటు భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు ఎస్సైలు ముగ్గురు గాలింపు చర్యల్లో భాగంగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గోదావరి దగ్గర ప్రత్యేక చొరవ చూపిస్తూ ఆంధ్ర పోలీసులతో మమేకమై తమదైన శైలిలో మద్దతు తెలియజేస్తూ భద్రాచలం బోటు వారిని పిలిపించి ప్రత్యేకశీ గా భద్రాచలం సిఐ నాగరాజు పర్యవేక్షణలో సహకారం అందించారు... రాత్రి కావడంతో గాలింపు చర్యలు నిలిపివేశారు.. అదేవిధంగా ఎటపాక, కుక్కునూరు పోలవరం నుంచి కూడా పోలీస్ సిబ్బంది వచ్చి భద్రాచలం పోలీసులు, ఆంధ్ర పోలీసులు సైతం కలసికట్టుగా గాలింపు చర్యలు చేపట్టారు..

వివరాల్లోకి వెళితే...

ఉగాది సెలవుల నేపథ్యంలో భద్రాచలాని కి కలిసి వచ్చిన వీరు నదిలో స్నానాలకు దిగగా ప్రమాదం చోటుచేసుకుందని తెలిసింది..

అమరావతి లోని ఎస్ఆర్ఎంటీ (రా=మీ) కాలేజీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, భద్రాచలం ప్రాంతానికి చెందిన తమ మిత్రులు అభిరామ్, శ్రీకర్‌లతో కలిసి ఎటపాక మండలం లోని పురుషోత్తమపట్నం గ్రామ శివారులో ఉన్న కొల్లిగూడెం ఇసుక ర్యాంప్ సమీపంలోని గోదావరి నది లో ఫోటోలు తీసుకుంటూ ఉండగా ఏడుగురు యువకులు అకస్మాత్తుగా వరద ప్రవాహంలో కొట్టుకుపోయారు. వీరిలో ఇద్దరు ఈత రావడంతో ఒడ్డుకు చేరుకోగా, మిగిలిన ఐదుగురు గల్లంతయ్యారు.

గల్లంతైన వారిని అభిరామ్, శ్రీకర్, తేజ, సతీష్, నవదీప్‌లుగా గుర్తించారు. ఇందులో అభిరామ్, శ్రీకర్ భద్రాచలం ప్రాంతానికి చెందినవారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టగా మధ్యాహ్నం మూడు గంటలకు ముగ్గురు యువకుల మృతదేహాలు లభ్యమయ్యాయి. భద్రాచలానికి చెందిన శ్రీకర్ మృతదేహాశీ తో పాటు ఉయ్యూరుకు చెందిన నవదీప్ మృతదేహం కూడా లభ్యమయింది. మరో మృతదేహం గుర్తించవలసి ఉంది.. అధికారులు శుక్రవారం రాత్రి తొమ్మిది గంటల వరకు గాలింపు చర్యలు చేపట్టారు..మరో ఇద్దరి మృతదేహాల కోసం వెతుకుతున్నారు. ఆంధ్ర పోలీసులతోపాటు తెలంగాణలోని భద్రాచలం పోలీసులు సంయుక్తంగా ఈ గాలింపు చర్యలు చేపట్టారు.

# కమిషనరేట్ పరిధిలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు

ప్రత్యేక ప్రార్ధన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పండుగ సందర్భంగా పార్కింగ్ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. ముస్లిం సోదరులు రంజాన్ పవిత్ర పండుగను కుటుంబ సభ్యులతో కలిసి అనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఇన్స్పెక్టర్లు భానుప్రకాష్,, సత్యనారాయణ, రాజిరెడ్డి పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం 21, మార్చి 2026

# నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ ఆదర్శనీయం

– రంజాన్ పవిత్ర మాసం
క్రమశిక్షణ, త్యాగ నిరతికి ప్రతీక
– సిపిఐ జిల్లా కార్యదర్శి
ఎస్ కె సాబీర్ పాషా



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం ఆదర్శనీయమని, పండుగ వేళ పేదల ముఖాల్లో చిరునవ్వులు నింపడం సంతోషకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని శుక్రవారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరం 2 ఇంక్లైన్ గ్రామపంచాయతీ, వన్నందాస్ గడ్డ ఏరియాల్లో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శ్యామల గోపాలం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సహకారంతో సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నిరుపేదలకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణ, దాతృత్వం, మానవతా విలువలను నేర్పుతుందని పేర్కొన్నారు. ఆకలి విలువ తెలిసేలా ఉపవాస దీక్షలు చేస్తూ, సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానం చేయడం ఈ పండుగ విశిష్టత అని వివరించారు. సమాజంలో వెనుకబడిన వర్గాలను ఆదుకోవడానికి శ్యామల గోపాలం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ట్రస్టు, తాండ్ర నారాయణ రావు (టిఎన్ఆర్) ట్రస్టు వంటి సంస్థలు ముందుకు రావడం శుభపరిణామమని, ప్రతి ఒక్కరూ ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మత సామరస్యాన్ని కాపాడుకుంటూ అందరూ ఐకమత్యంతో మెలిగినప్పుడే బలమైన సమాజ నిర్మాణం జరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. నయీమ్ ఖురేషి, షేక్ ఫహీమ్ దాదా, గోపి కృష్ణ, తూముల శ్రీనివాస్, అరుణ, సింగిరాల రమేష్, నగేష్, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

# అంకత మహేశ్వరరావు నివాసంలో ఘనంగా ఉగాది వేడుకలు..

–శుభాకాంక్షలు తెలిపిన అంకత నిషిత..





దమ్మపేట,సూర్య (మేజర్న్యూస్)– తెలుగు సంవత్సరాది పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు మండలపరిధిలోని మల్కారం గ్రామంలో పామాయిల్ రైతులు సంఘం నాయకులు, దమ్మపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు నివాసంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా అంకత ఉమామహేశ్వరరావు మనవరాలు, అంకత దినేష్ సుప్రియ దంపతుల గారాల పట్టి అంకత నిషిత తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా ప్రత్యేక అలంకారంతో తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. చిలిపి మాటల చిన్నారికి తల్లిదండ్రులు దినేష్ సుప్రియ దంపతులు..తాతయ్య నాయనమ్మలు అంకత ఉమామహేశ్వరరావు మురళి కుమారి దంపతులు ప్రత్యేక ఆశీస్సులు అందజేశారు చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ క్రమంలోనే మండల ప్రజలకు, రైతులకు ఉగాది శుభాకాంక్షలు తో పాటు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# శాసనమండలి ప్రభుత్వ విప్ గా ఎన్నికైన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

–శుభాకాంక్షలు తెలిపిన కాకా రమేష్.



దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–శాసనమండలి ప్రభుత్వ విప్ గా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఎన్నికైన సందర్భంగా యూత్ కాంగ్రెస్ దమ్మపేట మండల అధ్యక్షులు కాకా రమేష్ ఒక ప్రకటనలో ఆయనకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేసారు. బల్మూరి వెంకట్ ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా రెండు పర్యాయాలు పనిచేశారు. జాతీయ కార్యదర్శిగా ఎన్ఎస్యుఐ లో బాధ్యతలు నిర్వర్తించారు. విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా బల్మూరు వెంకట్ ఎన్నో సమస్యలపై పోరాటాలు చేసి విశిష్ట సేవలను అందించారు.వారి అమూల్యమైన సేవలను కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఎమ్మెల్సీగా బల్మూరు వెంకట్ పేరును ప్రకటించిన విషయం విధితమే.అదే విధంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా కూడా వ్యవహరిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీకి వెంకట్ అందిస్తున్న సేవలకు గాను శాసనమండలి విప్ గా వారి పేరును ప్రకటించడం జరిగింది.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కొరకు కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని చెప్పడంలో బల్మూరు వెంకట్ ఒక ఉదాహరణ అని సంతోషం వ్యక్తం చేశారు.

# వడగండ్ల వాన ఉరుముల మెరుపులతో భారీ వర్షం

–ఉపశమనం పొందిన మండల ప్రజలు

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– వేసవి తాపానికి ఆళ్లపల్లి మండల ప్రజలు అల్లాడిపోతూ రెండు రోజులుగా మారుతున్న వాతావరణానికి కొద్దిగా ఉపశమనం పొందుతున్నారు. ఒక్కసారిగా శుక్రవారం సాయంత్రం ఉరుముల మెరుపులతో వడగండ్ల వాన ఉగ్రరూపం దాల్చింది. చేతికందే దశలో ఉన్న పంటల పరిస్థితిపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు దేశ ప్రయోజనాలకు విరుద్ధం



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–దేశ ,రాష్ట్ర ప్రజలకు సంబంధించిన విషయాలపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి .భూక్య. వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం టేకులపల్లి మండలం లోని కొప్పురాయి గ్రామ పంచాయతీ పరిధిలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్ పి జి. గ్యాస్ బండలతో నిరసన తెలిపారు. పలువురు మాట్లాడారు.రోజురోజుకు పెరుగుతున్న ఎల్ పిజి. గ్యాస్ ధరలు సామాన్య ప్రజలపై తీవ్ర భారం మోపుతున్నాయన్నారు. మధ్యతరగతి , పేద ప్రజల జీవన వ్యయాలు పెరిగిపోతున్న, సమయంలో గ్యాస్ ధరలను తగ్గించాలని ,కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందం వల్ల దేశీయ వ్యవసాయ రంగం, టెక్స్టైల్ పరిశ్రమ , చిన్న వ్యాపారాలు తీవ్ర నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.రైతుల భవిష్యత్తును దెబ్బతీసే విధంగా ఎలాంటి ఒప్పందాలు చేసుకోవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.దేశ యువత భవిష్యత్తు, టెక్నాలజీ రంగంలో ఉద్యోగ అవకాశాలు, డేటా భద్రతపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలన్నారు. దేశ టెక్నాలజీ భవిష్యత్తు, యువత అవకాశలు కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.రైతులు, యువత, సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో సర్పంచ్ .చింత. కళ్యాణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జారే సమ్మక్క, ఈసాల రవి దొర, వార్డ్ మెంబెర్స్ జారే మంగయ్య, జరుపుల శంకర్,జారే ఆదినారాయణ, గదేశ్ తదితరులు పాల్గొన్నారు.

# 108 వాహన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

–జిల్లా సమన్వయకర్త సతీష్



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల 108 అంబులెన్స్ వాహనాన్ని శుక్రవారం జిల్లా సమన్వయకర్త సతీష్ తనిఖీ చేశారు. వాహనంలోని పరికరాలను వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు అలాగే వాహనం మరమ్మలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 108 సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది పరమ సునీల్ కుమార్, ఈఎంటి భాగ్యమ్మ, ఆకాశ్,శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభను విజయవంతం చేయండి



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–స్వతంత్ర హక్కులు కోల్పోయిన ఎస్సీ కులాల హక్కుల సాధనకై ఏప్రిల్ 2న కొత్తగూడెంలో చేపట్టిన ర్యాలీ,బహిరంగ సభను విజయవంతం చేయాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సభ విజయవంతం కై ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో తొలగించిన ఎస్సీ కులాలకు స్థానిక రాజకీయ రిజర్వేషన్ తో పాటు సాగు భూములకు,పోడు భూములకు ఆంక్షలు లేకుండా హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కొత్తగూడెంలో జరిగే సభకు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనశీనేని సాంబశివరావు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ హాజరవుతారని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతం పేరుతో హక్కులు కోల్పోయిన ఎస్సీ కులాలంతా ఐక్యంగా కదలి వచ్చి సభ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడ రమేష్, జిల్లా నాయకులు కర్లపూడి సుందర్ పాల్, మండల నాయకులు బొమ్మెర సత్యం, దుర్గం లక్ష్మీనారాయణ, జనగం లాలయ్య ,జనగం శివకుమార్, దుర్గం చిన్నికృష్ణ, దుర్గం సృజన్, ఆగయ్య,గాంధర్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తాటిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండల కేంద్రానికి చెందిన పొన్నం రాములు అనే కల్లుగీత కార్మికుడు ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలైన ఘటన మండల కేంద్రంలో జరిగింది. అక్కడే ఉన్న స్థానికులు గమనించి మండల ప్రాథమిక వైద్యశాలకు తరలించారు. డాక్టర్ రేవంత్ ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి 108 తరలించారు.



# ప్రతి ఇంటా రంజాన్ పండుగ సంతోషాలు వెల్లివిరియాలి

**– దానధర్మాల ద్వారా పేదల కళ్లలో ఆనందం చూడటమే నిజమైన పండుగ**
**–జిల్లా ప్రజలందరికీ పవిత్ర ఈద్–ఉల్–ఫితర్ శుభాకాంక్షలు**
**– ఎమ్మెల్యే కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– రంజాన్ పండుగ సమానత్వానికి, మానవత్వానికి నిలువుటద్దమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని వారు ముస్లిం కుటుంబాలకు, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ముస్లిం సోదరులందరూ ఎంతో సంతోషంగా ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. నెలరోజుల పాటు కఠినమైన ఉపవాస దీక్షలు చేపట్టి, క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని గడపడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ముఖ్యంగా జకాత్ వంటి దానధర్మాల ద్వారా పేదవారి ఆకలి తీర్చడం రంజాన్ పౌనఃపున్యాన్ని చాటుతుందని వారు వివరించారు. భద్రాద్రి జిల్లా మతసామరస్యానికి పెట్టింది పేరు అని, అల్లాహ్ ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరియాలని వారు ప్రార్థించారు. మనిషిలోని స్వార్థాన్ని వీడి, తోటివారికి సహాయపడే గుణాన్ని ఈ పండుగ పెంపొందిస్తుందని తెలిపారు. పవిత్ర ప్రార్థనలు సమాజంలో శాంతిని, ఐక్యతను నెలకొల్పాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. సంప్రదాయబద్ధంగా, ఉత్సాహంగా పండుగను జరుపుకోవాలని వారు కోరారు.

# బడ్జెట్ లో విద్యా రంగానికి కేటాయింపులు ఏవి??

**–జే.బీ.పీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేలా ఉందని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు.బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యా రంగానికి 15 శాతం నిధులను బడ్జెట్ లో కేటాయిస్తామని హామీ ఇచ్చి కేవలం 8.2 శాతం మాత్రమే నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారని,ఈ అరకొర నిధులు ఉద్యోగుల జీతభత్యాలకు కూడా సరిపోవని విమర్శించారు.3,24,234 కోట్లతో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వైద్య రంగానికి కేవలం 13679 కోట్లను మాత్రమే కేటాయించి పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని,జాబ్ క్యాలెండర్ పై ప్రస్తావించలేదని,ఆరు గ్యారంటీ ల అమలు పై బడ్జెట్ లో ఎక్కడ ప్రస్తావన లేదని,ఉద్యోగాలకు సంబంధించిన పీఆర్సీ పై ప్రకటన లేకపోవడం దారుణమన్నారు.రాజీవ్ యువ వికాసానికి పోయిన బడ్జెట్ లో 6 వేల కోట్లు కేటాయించి 6 పైసలు కూడా ఖర్చు చేయలేదని దెప్పిపొడిచారు.ఈ బడ్జెట్ అంకెల గారడి తప్ప సామాన్య,పేద ప్రజలకు వొనగూరింది ఏమి లేదని విమర్శించారు.

# మున్నూరు కాపులను ఓటు బ్యాంకు గా వినియోగించుకుంటున్న రాజకీయ పార్టీలు

**– ఐక్యతగా ముందుకు సాగితే అడ్డంకులు ఉండవు**
**– మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షులు పింగళి నరేష్**






ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)–మున్నూరు కాపులను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు కోసం వాడుకొంటూ వదిలేస్తున్నారని మున్నూరు కాపు ఇల్లందు పట్టణ అధ్యక్షులు పింగళి నరేష్ అన్నారు.శుక్రవారం స్థానిక కరెంట్ ఆఫీస్ వద్దగల పింగళి హోండా షోరూంలో నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు కౌన్సిలర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులంతా ఐక్యంగా ఉండి పోరాడివే సాధించలేని అంటూ ఏమీ ఉండదని పింగళి అన్నారు.ఇల్లందు మున్సిపాలిటీలో 5,19 వార్డులలో చిల్లా విజయభారతి శ్రీనివాస్, పింగళి అనూహ్య నరేష్ ఇద్దరు మహిళలు మున్నూరు కాపు సంఘం నుంచి కౌన్సిలర్ గా విజయం సాధించడం జరిగిందని తెలిపారు. రాజకీయ పార్టీలు మున్నూరు కాపులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వినియోగించుకుంటున్నారని, పదవులకు విషయంలో ప్రక్కకు పెట్టడం బాధకరమని పేర్కొన్నారు. మున్నూరు కాపు కులస్తులు అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలవాలని ఆకాంక్షించారు. ఇల్లందులో మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం పలువురు మున్నూరు కాపు కులస్తులు ప్రస్తుత కౌన్సిలర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొక్కు నాగేశ్వర రావు, కటకం పద్మావతి, తోట మాజీ కౌన్సిలర్లు కొక్కు నాగేశ్వర్ రావు, కటకం పద్మావతి, తోట లలిత శారద, లాయర్ దంతాల ఆనంద్, ఉపాధ్యక్షులు పగడాల చందు, పాలెపు ఆనంద్, మున్నూరు కాపు కులస్తులు రాజూరి మంజుల, నల్ల శ్రీను, దుర్గారావు, పెద్దినేని హరినాథ్ బాబు, కలవల సుధాకర్, చెట్టి సునీత, రాఘవరపు రాకేష్, ప్రేమ్, గౌతమ్, మాధవ్, నితీష్, బత్తిని సాంబ తదితరులు పాల్గొన్నారు.

# విద్య వైద్య వ్యవసాయ రంగాలను విస్మరించిన బడ్జెట్

**–సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి..**

భద్రాచలం ఆర్ సి సూర్య( మేజర్ న్యూస్ )ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యా వైద్యం వ్యవసాయ రంగాలను పూర్తిస్థాయిలో విస్మరించారని సిపిఐఎం జిల్లా కార్యదర్శి.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026,27 బడ్జెట్ పై ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా బడ్జెట్లో ప్రధానమైనటువంటి రంగాలైన విద్యా, వైద్యం, అలాగే వ్యవసాయం లాంటి వాటి కేటాయింపులు తగిన స్థాయిలో లేవని అన్నారు. మూడు లక్షల 24 వేల కోట్ల పైచిలుకు తో ప్రవేశపెట్టిన బడ్జెట్లో వైద్య రంగానికి 10 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం మూడు శాతం నిధులతో సరిపెట్టారని అన్నారు.విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం ఐదు శాతంతో సరిపెట్టారని ,వ్యవసాయ రంగానికి ప్రధానమైన 70 శాతం మంది జీవిస్తున్నటువంటి వ్యవసాయ రంగానికి, ఆ స్థాయిలో నిధులు కేటాయించలేదని నర్సారెడ్డి ఆరోపించారు. అంతేకాకుండా బీసీలకు కేవలం నామ్కే వాస్తె నిధులు కేటాయించారని అన్నారు. ఈ విధంగా అన్ని వర్గాలకు తగిన స్థాయిలో నిధులు కేటాయించలేదని వాళ్ళు అనుకున్న వాళ్లకు ఉపయోగపడే వాటికి నిధులు భారీగా కేటాయించుకున్నారని ఇది సరైన విధానం కాదని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఈ దేశం బాగుపడాలన్న ఈ రాష్ట్రం బాగుపడాలన్న ప్రధానంగా కావలసినటువంటిది విద్య ఆ విద్యారంగానికి తక్కువ కేటాయిస్తే ఏ విధంగా అభివృద్ధి జరుగుతుందని ఆయన ప్రశ్నించారు., అలాగే ఈ రోజున కార్పొరేట్ హాస్పిటల్ విచ్చలవిడిగా ప్రజలను దోపిడీ చేస్తుంటే దానికి తగిన రీతిలో వైద్యరంగానికి కేటాయించాల్సిన నిధులను సరిగా కేటాయించలేదని అలాగే వ్యవసాయ రంగానికి 20 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 71/2 శాతం నిధుల కేటాయించారని ఇది సరైన కాదని అన్నారు. ప్రధానమైన రంగాల్ని చిన్నచూపు చూస్తూ తగిన స్థాయిలో నిధులు కేటాయించనందున ఈ బడ్జెట్ ప్రజాఅనుకులశీగా లేదని నర్సారెడ్డి స్పష్టం చేశారు.



# మతసామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు మతసామరస్యానికి ప్రతీకగా శుక్రవారం గౌరిశెట్టి నాగభూషణం,భారతి దంపతులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గౌరిశెట్టి శ్రీనివాసరావు, విజయ లలిత ఎస్సై సోమేశ్వర్,సర్పంచ్ వాసం సుస్మిత, ఉప సర్పంచ్ సయ్యద్ ఆరిఫ్, ముస్లి మత పెద్దలు సయ్యద్ హఫీజ్,ఎండీ.అతహార్, ఎండీ.నయీామ్, సయ్యద్ యూనుస్ పాషా, ఎండీ.హైమద్, ఎండీ.ఫయీామ్,సయ్యద్ సాబీర్,అయ్యుబ్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

# అక్రమంగా నిల్వ చేసిన 39 LPG సిలిండర్లు స్వాధీనం

### -6A కేసులు నమోదు

జిల్లా సివిల్ సప్లయ్ అధికారి (DCSO) సిబ్బందితో కలిసి అక్రమ LPG సిలిండర్ల నిల్వపై మూడు వేర్వేరు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మొత్తం 39 LPG సిలిండర్లు స్వాధీనం చేసుకోవడమైనది. ఇట్టి అక్రమ నిల్వకు పాల్పడిన వారిపై 6A కేసులు నమోదు చేయబడ్డాయి.

1.రఘునాథపాలెం మీసేవా కేంద్రంలో తనిఖీ సందర్భంగా అక్రమంగా నిల్వ చేసిన 32 LPG సిలిండర్లు స్వాధీనం చేసుకోబడ్డాయి. మీసేవా ఆపరేటర్ అయిన జంగాల దుర్గారావు మీద అవశ్యక వస్తువుల చట్టం(EC,Act)కింద 6A కేసు నమోదు చేయబడింది.

2.ఖమ్మం NTR సర్కిల్‌లో గల భవాని బిర్యాని హోటల్‌లో నిర్వహించిన తనిఖీలో వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్న 3 గృహ వినియోగ సిలిండర్లను ఉపయోగించిన నేరానికి 6A కేసు నమోదు చేయబడింది.

3.రఘునాథపాలెంలోని సితారా హోటల్‌లో తనిఖీ జరిపి అక్రమంగా



నిల్వ చేసిన 4 LPG సిలిండర్లు స్వాధీనం చేసుకోబడ్డాయి. హోటల్ నిర్వాహకుడిపై 6A కేసు నమోదు చేయబడింది. LPG వినియో గదారులకు తెలియజేయవలసినదేమిటంటే, గృహ అవసరాల కొరకు మాత్రమే సంఫరా అయ్యే LPG సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వాడు కోవడం చట్ట విరుద్ధం. అలాంటి అక్రమ కార్యకలాపాలను గమనించిన వారు వెంటనే DCSOకార్యాలయానికి సమాచారం అందించవలసిందిగా కోరుతున్నాము.

---

# ఉత్సాహంగా... ఉల్లాసంగా...

### - అంగరంగ వైభవంగా శ్రేయస్ వన్ సిటీ బ్రోచర్ ఆవిష్కరణ
### - ఉర్రూతలూగించిన సునీత సినీ గేయాలు
### -సందడి చేసిన సినీ హీరోయిన్లు మీనాక్షి చౌదరి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** వందనం గ్రామం రోడ్డులో గురువారం సాయంత్రం అద్భుతమైన వాతావరణంలో శ్రేయస్ ఫ్యూచర్ సిటీ డెవలపర్స్ ఆధ్వర్యంలో "శ్రేయస్ వన్ సిటీ" బ్రోచర్ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఖమ్మం నగర అభివృద్ధికి నూతన దిశను సూచించే ఈ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం ఉత్సాహభరితంగా, సందడిగా సాగింది. ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా సినీ ప్రముఖులు హాజరై కార్యక్రమానికి మరింత మెరుగులు చేకూర్చారు. యువత హృదయాలను గెలుచుకున్న హీరోయిన్ మీనాక్షి చౌదరి పాల్గొని అభిమానులను అలరించారు. వారి





సందడి, అభిమానులతో సెల్ఫీలు, నవ్వులు కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చాయి. అదే విధంగా, సినీ గాయని సునీత తన మధుర గాత్రం తో, సినీ గేయాలతో సభను ఉర్రూతలూగించారు. ఆమె పాటలకు ప్రేక్షకులు కేరింతలు కొడుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శ్రేయస్ వన్ సిటీ ప్రాజెక్ట్ ఆధునిక సదుపాయాలతో, నూతన జీవన విధానానికి తగిన విధంగా రూపుదిద్దుకుంటుందని నిర్వాహకులు శ్రేయాస్ శ్రీనివాస్ తెలిపారు. భవిష్యత్ నగర రూపకల్పనలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తానికి, ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం ఖమ్మం నగరంలో ఒక ప్రత్యేకమైన సంబరంగా నిలిచింది. ఉత్సాహం, వినోదం, అభివృద్ధి అన్నీ కలిసిన ఈ వేడుక హాజరైన వారందరికీ చిరస్మరణీయ అనుభూతిని అందించింది.

# ప్రపంచ పిచ్చుకల దినోత్సవం...

### -కారేపల్లి రేంజ్ పరిధిలో పిచ్చుకల అవగాహన కార్యక్రమం.





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిట కారేపల్లి, మార్చి 20ఊప్రపంచ పిచ్చుకల దినోత్సవం మార్చి20 పురస్కరించుకుని ఈరోజు కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ ఏడాది "పిచ్చుకలకు అనుకూలమైన నగరాలు సమాజాలను సృష్టించడం" అనే ఇతివృత్తంతో.. ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.?ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ..ప్రస్తుతం అంతరించిపోతున్న పక్షి జాతులలో పిచ్చుకలు ప్రధానమైనవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి సమతుల్యతలో పిచ్చుకల పాత్ర కీలకమని,వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని గుర్తు చేశారు. పిచ్చుకలను కాపాడుకోవడం ద్వారానే మనం పర్యావరణాన్ని, భావితరాల మనుగడను కాపాడుకోగలమని తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా పిచ్చుకల దాహాన్ని, ఆకలిని తీర్చడానికి ప్రతి ఒక్కరూ తమ ఇంటి బయట,డాబాలపైన చిన్న పాత్రలలో నీటిని, చిరుధాన్యాలను ఉంచాలని అటవీ శాఖ కోరుతోంది. మన చుట్టూ ఉన్న పిచ్చుకలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా వాటి జీవనానికి అండగా నిలవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి.ఎపాఫ్రోడిటస్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి చక్రవర్తి,పి కిషోర్ కుమార్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ ఉష,పద్మ ,సైదా ,గాంధీ , పుష్పలత,నాగరాజు, శ్రీకాంత్,రమేష్ , చందర్,సిద్ధ రావు, కవిత తదితరులు పాల్గొన్నారు.

# కోట మైసమ్మ హుండీ లెక్కింపు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మంజిల్లా,కామేపల్లిమండలం కొత్త లింగాల గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానం. సదరు దేవాలయం యొక్క హుండీలను శ్రీ ఆర్. సమత గారు పరిశీలకులు దేవాదాయశాఖ ఖమ్మం విభాగము గారి పర్యవేక్షణలో తేది20/03/2026 శుక్రవారం రోజున కార్యనిర్వహణ అధికారి శ్రీ కొండ కింది వేణుగోపాలచార్యులుగారు సమక్షంలో విప్పుట జరిగినది. సదరుజాతర హుండీలను విప్పగా రూ: 69703/- అక్షరాల ఆరవై తొమ్మిది వేల ఏడు వందల మూడు రూపాయలు మాత్రమే వచ్చినవి . మరియు జాతర సందర్భముగా పూజ రుసుములు ద్వారా రూ: 13500/- వచ్చినవి. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరంరూ .13877/-ఆదాయం ఎక్కువుగా వచ్చినది. కార్యక్రమంలో , బాచిమంచి. పుల్లయ్య శర్మఅర్చకులు , శ్రీ బి.వర ప్రసాద్ జునీయర్ అసిస్టంట్ సిబ్బంది, స్థానిక సర్పంచ్ ఇట్టా.శ్రీనివాసరావు భక్తులు తోటకూరి శ్రీనివాసరావు రాయల కోటయ్య, బొందల వెంకట్, యచు బ్రహ్మం, కమటం వెంకటేశ్వర్లు కంకటి సురేష్ ఎద్దుల వెంకట్ ,జక్కా రవి, ఎడ్లపల్లి బాబు, తోటకూర కిరణ్ బాబు, తోటకూరి శ్రీనివాసరావుగార్లు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..



# ముస్లీం సోదరుల పెద్ద పండుగ రంజాన్





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ముస్లీం సోదరుల పెద్ద పండుగ రంజాన్ అని,ఈ పండుగను ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ, సుడా మాజీ చైర్మెన్ బచ్చు విజయ్,నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అన్నారు. నగరంలోని త్రీ టౌన్ ప్రాంతంలో గల 32 వ డివిజన్ లో పార్టీ డివిజన్ అధ్యక్షులు నన్నే పఠాన్ అధ్యక్షతన జరిగిన రంజాన్ తో ఫా కిట్ ల పంపిణీ కార్యక్రమం లో ఆయన అతిధి గా పాల్గొని కోట్లను 50 మందికి పంపిణీ చేశారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ రంజాన్ పండుగ ఎంతో విశిష్ట మైనదని అన్నారు. ప్రతీ ఒక్కరూ మానవాళి సుఖశాంతులు కోసం ప్రార్ధనలు చేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నామవరపు సతీష్ తదితరులు పాల్గొన్నారు

# 46 డివిజన్ లో రంజాన్ తోఫా పంపిణీ చేసిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి







**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...**

స్థానిక 46 డివిజన్ జూబ్లీపుర, సారధినగర్ లలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ అందించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించడం జరుగుతుందని వారు తెలిపారు. కార్పొరేటర్ ముస్లిం కుటుంబాలకు సేమియా ప్యాకెట్లు తదితర సామాగ్రి అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి , నగర ఓబిసి అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నాయకులు ఎమ్మే రామకృష్ణ, బాల్దె నాగేశ్వరరావు, గోనెల రవిశంకర్, ఎండి మస్తాన్, మీర్జా అజీజుల్లా బేగ్, తుపాకుల మధు, తుల్మా శ్రీనివాస్, రుద్ర సదానందం, చిన్నం నరసయ్య, సెల్వం జ్ఞానేశ్వర్, మీరా సాహెబ్ , నజీర్, గోనెల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# వృద్ధురాలు పోగొట్టుకున్న సొమ్మును తిరిగి అప్పగించిన పోలీసులు



**మధిర సూర్య మేజర్ న్యూస్**

మధిర పట్టణం ఎస్సి కాలని కి చెందిన దారమల్ల కనకమ్మ (70) అనే వృద్ధురాలు శుక్రవారం ఆకృతి బట్టల దుకాణం సమీపంలో టీ కొట్టు దగ్గర టీ త్రాగేందుకు వెళ్లి తిరిగి వెళ్ళిపోయింది. తరువాత ఆమె చూసుకునేసరికి తన దగ్గర ఉన్న 25 వేల రూపాయల నగదు పోయినట్లు గమనించిన ఆమె మధిర టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ దోమల రమేష్ ను ఆశ్రయించింది. వెంటనే స్పందించిన ఎస్ హెచ్ ఓ రమేష్ బ్లూ కోర్ట్ సిబ్బందిని బి. కొండ హోంగార్డు మధు లను రంగంలోకి దింపారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా వృద్ధురాలు పోగొట్టుకున్న నగదును తీసుకున్న వ్యక్తిని గుర్తించి ఆ వ్యక్తిని తీసుకుని వచ్చి పోగొట్టుకొన్న 25 వేల రూపాయల నగదును దారమళ్ళ కనకమ్మకు అప్పగించారు. పోగొట్టుకున్న నగదును తిరిగి అప్పగించినందుకు వృద్ధురాలు తారమళ్ళ కనకమ్మ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. వెంటనే స్పందించి పోగొట్టుకున్న నగదును రికవరీ చేసిన బ్లూ కోర్టు సిబ్బందిని, ఎస్సై నవిత ను ఎస్ హెచ్ ఓ రమేష్ అభినందించారు.

## లిమిటెడ్ కంపెనీ తరపున కాంట్రాక్ నష్టపరిహార చట్టం కింద రూ.31,31,000/-



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ హైవే పనులలో హెచ్ జి ఇన్ఫ్రా ఇంజనీరింగ్ లిమి టెడ్ కంపెనీ తరపున కాం ట్రాక్ కార్మికుడిగా పని చేస్తున్న Paravesh అనే కార్మి కుడు విధి నిర్వహణలో ఉండగా గత సంవత్సరం జూలై 30 తేదీన జరిగిన ప్రమాదంలో తన కుడి చేతిని కోల్పోయినారు. ఈ ఘటనపై సంబంధిత సంస్థకు నోటీసు జారీ చేయగా, యాజమాన్యం అయిన ఇంజనీరింగ్ లిమిటెడ్ వారు కార్మిక నష్టపరిహార చట్టం కింద రూ.31,31,000/- మొత్తాన్ని డిపాజిట్ చేయడం జరిగింది. ఈరోజు, బాధిత కార్మికుడు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఫతేపూర్ నుండి ఖమ్మం చేరుకోగా, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ఆ నష్టపరిహార మొత్తాన్ని చెక్కు రూపంలో అందజేసి, అనంతరం అతని బ్యాంకు ఖాతాలోకి ఆ మొత్తాన్ని ఆన్లైన్ ద్వారా వెంటనే జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ, పని ప్రదేశాలలో ఎలాంటి ప్రమాదాలు జరిగినా, ఇన్సూరెన్స్ లేదా ఇతర భద్రతా అంశాల పరంగా కార్మికులకు ఇబ్బందులు ఎదురైన సందర్భంలో వెంటనే కార్మిక శాఖను సంప్రదించాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియను ఉప కార్మిక కమిషనర్ ఖమ్మం, శ్రీ కే. విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వేగవంతంగా పూర్తి చేయడం జరిగింది.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మాజీ మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలతో ఆధ్యాత్మిక చింతన పెంచే ఈ పండుగ సోదరభావాన్ని పెంపొందించాలని కాంక్షించారు. రంజాన్ పండుగ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని పువ్వాడ అన్నారు.

## పేద ముస్లింమహిళలకు చీరల పంపిణీ



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల పరిధిలోని రాయి గూడెం గ్రామంలో రంజాన్ సందర్భంగా ముస్లిం పేద మహిళలకు పండితాపురం గ్రామానికి చెందిన రేష్మ చికెన్ సెంటర్ యజమాని షేక్ రబ్బాని పాషా గారి ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు రమాదేవి. ఉప సర్పంచ్ పర్మిశెట్టి సాంబయ్య. వార్డు మెంబర్లు చిన్నబోయిన అరుణ ఉబ్బని నాగార్జున. కాంగ్రెస్ నాయకులు జి రవి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# గ్యాస్ కొరత లేకుండా చూడండి

### -మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్




**వైరా సూర్య ఆర్సి :--**
గురుకుల పాఠశాలలకు మరియు ప్రజలకుగ్యాస్ కొరత లేకుండా చూడండి. వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్. వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామం వద్ద ఉన్న ఇండియన్ గ్యాస్ గోడౌన్ వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ స్థానిక వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ సూచన మేరకు సందర్శించి వైరా మండల ప్రజలకు మరియు వైరా మున్సిపాలిటీలోని ప్రజలకు గ్యాస్ సప్లై చేయటంలో జరుగుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా వైరా మండలంలోని మరియు మున్సిపాలిటీలోని గురుకుల పాఠశాల అయిన ఎంతీం జూనియర్ కళాశాల, Tswrs జూనియర్ కళా శాల మరియుMJPTBCWRS రెబ్బవరం నందుగల ఉన్న గురుకుల పాఠ శాలలకు కచ్చితంగా గ్యాస్ సప్లై అందించాలని పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా విద్యార్థులకు ఎటువంటి ఆటంకం కలిగించకూడదని స్థానిక కళాశాలల ప్రధానోపాధ్యాయులు స్థానిక శాసనసభ్యులకు కోరగా వారి సూచన మేరకు గ్యాస్ గోడౌన్ సందర్శించి అక్కడ పనిచేస్తున్న అధికారులకు గ్యాస్ కొరత లేకుండా చూడాలని మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి తెలియజేశారు అదేవిధంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని మరియు వైరా మండల ప్రజలు కూడా ఎటువంటి ఇబ్బంది కలగకుండా గ్యాస్ అప్లై చేయాలని ఆయన వారికి సూచించారు..

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా మలీదు హైమావతి ఎంపిక



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
జిల్లా రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూర్చేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. మలీదు హైమావతిని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా నియమించారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తన ఎంపికకు సహకరించిన నాయకులు, కార్యకర్తలు అభిమానులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీ నివాసరెడ్డి లతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, పువ్వాళ్ల దుర్గ ప్రసాద్, నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున గతంలో బల్లేపల్లి సర్పంచ్ గా, ఖమ్మం అర్బన్ మండలం జడ్పీటిసిగా పని చేశానని, కష్ట కాలంలో కూడా పార్టీ ని అంటిపెట్టుకుని ఉన్నామని తన భర్త 2వ వార్డు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ గా మలీదు వెంకటేశ్వరరావు కొనసాగుతున్నారని ,తమ డివిజన్ తో పాటు కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం కోసం కృషి చేస్తామన్నారు మలీదు హైమావతి. జిల్లాలో పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేస్తామని హైమావతి స్పష్టం చేశారు.

# నాలుగో స్తంభానికే ద్రోహమా?

- జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటానికి బీజేపీ అండ
- పాలకుల కన్ను.. జర్నలిస్టుల స్థలాలపైనేనా?
- సొంతింటి కోసం కలం యోధుల పోరు.. ,- ఆ ..హామీలు ఏమయ్యాయి ?
- కల్లబొల్లి మాటలు కట్టిపెట్టి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని బీజేపీ డిమాండ్
- జర్నలిస్టుల దీక్షా శిబిరంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సూటి ప్రశ్న



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
సమాజంలో ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉంటూ, అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో విలేకరులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు బీజేపీ పూర్తి మద్దతు ప్రకటించింది. శుక్రవారం ఈ దీక్షా శిబిరాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు సందర్శించి జర్నలిస్టుల పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరిని, స్థానిక మంత్రుల నిర్లక్ష్యాన్ని వారు తీవ్రంగా ఎండగట్టారు. అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు గుప్పించిన కాంగ్రెస్ నాయకులు, గద్దెనెక్కాక ఏ వర్గాన్నీ దగా చేయకుండా వదిలిపెట్టలేదని విమర్శించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విలేకరులను మోసం చేయడం పాలకుల పతనానికి నాంది అని వారు హెచ్చరించారు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల తీరుపై బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే, తన సొంత డబ్బులతో ఇళ్లు నిర్మించి ఇస్తానని గొప్పలు చెప్పిన మంత్రి పొంగులేటి.. ఇప్పుడు ఆ మాటలను ఎందుకు నిలబెట్టుకోవడం లేదని నిలదీశారు. ఎస్సార్ గార్డెన్స్ (ఫంక్షన్ హాల్) వెనుక జర్నలిస్టుల కోసం గతంలో కేటాయించిన భూమిపై కొందరు పెద్దల కన్ను పడిందని, దాన్ని కబ్జా చేసే ఉద్దేశంతోనే పంపిణీలో ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, ఈ న్యాయమైన సమస్యను పరిష్కరించాల్సింది పోయి, ఈ వ్యవహారంలో తనను లాగొద్దంటూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దాటవేత ధోరణి అవలంబించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. అవినీతి, భూకబ్జాలతో వేల కోట్లు వెనకేసుకుంటున్న నాయకులు, సమాజం కోసం పనిచేసే విలేకరుల సొంతింటి కలను నెరవేర్చడంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని బీజేపీ నేతలు ప్రశ్నించారు. ప్రభుత్వం కల్లబొల్లి మాటలు కట్టిపెట్టి, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసే ప్రక్రియను తక్షణమే వేగవంతం చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విలేకరుల పక్షాన నిలబడి ఆందోళనలను తీవ్రతరం చేస్తామని, ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మందడపు సుబ్బారావు, రవి రాథోడ్, మంద సరస్వతి, మారుతినేని వీరభద్ర ప్రసాద్ , గడిలా నరేష్ , రాము తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఇన్ స్పైర్ అవార్డుకు ఎక్స్ లెంట్ విద్యార్థిని

**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)–**



పినపాక మండలం ఏడూళ్ల బయ్యారంలోని ఎక్స్ లెంట్ భాష హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న జి. గీతిక జాతీయ ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికైంది. "కొండ ప్రాంతాలలో సురక్షిత ప్రయాణం"(సేఫ్ జర్నీ ఎట్ ఘాట్ రోడ్డు) అను వినూత్న ఆలోచనకు గాను జాతీయ స్థాయిలో ఇన్స్ పైర్ అవార్డు బి మనక్,2026 కు ఎంపికైనట్లు ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ తెలిపారు.జాతీయ స్థాయిలో ఎంపికైనందుకు విద్యార్థినిని పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులలో సైన్స్, పరిశోధన మరియు ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి భారత ప్రభుత్వం ఇన్స్ పైర్ అవార్డు మనక్ అనే బృహత్తర కార్యక్రమాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమం మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులలోని నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.జాతీయ స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఆలోచనల రూపకల్పనకు కేంద్ర ప్రభుత్వం రూ. 10,వేలు పురస్కారం ఇవ్వడంతో పాటు జిల్లా, రాష్ట్ర మరియు జాతీయస్థాయి సైన్స్ ప్రదర్శనలలో పాల్గొనే అవకాశం కల్పిస్తుందన్నారు.ప్రతి సంవత్సరం ఇన్స్ పైర్ అవార్డు మనక్ కు ఎక్స్ లెంట్ విద్యా సంస్థల , విద్యార్థిని విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఎక్స్ లెంట్ విద్యాసంస్థల డైరెక్టర్లు ఖాదర్ షరీఫ్, యాకూబ్ షరీఫ్,ముక్కు నరసారెడ్డి బండారు నరేంద్ర, ప్రిన్సిపల్ అంకం సురేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20వ వార్డులో చీరల పంపిణీ

**వైరా సూర్య ఆర్సి :-**




రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరీమణులు పండుగను భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని ఖమ్మం జీవి మాల్ వారి విశిష్ట ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం సీతామహాలక్ష్మి శ్రీనివాస్ అన్నారు వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు నందు లయన్స్ క్లబ్ రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేంద్రరావు అభ్యర్థన మేరకు వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి ఉండు వరలక్ష్మి శ్యాం బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి హాజరైన గుర్రం సీతామహాలక్ష్మి మాట్లాడుతూ జీవి మాల్ వారి శతాబ్ది వేడుకల్లో భాగంగా 50 మంది ముస్లిం సోదరీమణులకు పదివేల రూపాయలు విలువ చేసే చీరలు పంపిణీ చేస్తూ ఆమె మాట్లాడినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైరా మున్సిపాలిటీ చైర్మెన్ శ్రీమతి డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ విశిష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదవారి గురించి ఆలోచించటం వారిని గుర్తించి పండుగ వేళ నూతన వస్త్రాలు ధరించి ఆనందంగా ఉండాలని ఆలోచనతో 20వ వార్డులో సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమని రంజాన్ మాసము అంటేనే దానధర్మాలకు దాతృత్వాలకు మనకున్న దానిలో ఇతరులకు సహాయం చేయమని అర్థమని ఆమె మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్, రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేంద్రరావు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, జాల పుల్లారావు మహాలక్ష్మి ఉయ్యూరు రామకృష్ణ వార్డు సభ్యులు తదితరులు పాల్గొని ముస్లిం సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసినారు..

# ప్రాథమిక విద్యా ప్రమాణాలు పెంచాలి

**– సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్**

**– మండలంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యపై అసంతృప్తి**

**– ప్రధానోపాధ్యాయుల పనితీరుపై ఆగ్రహం.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



మండల పరిషత్ పరిషత్ పాఠశాలలో విద్యా ప్రమాణాలను మరింతగా పెరగాలని అందుకు ప్రధాన ఉధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశించారు. మండలంలోని ఎంపీఎస్ స్కూల్లో విద్య ప్రమాణం అధ్వానంగా ఉందని పెనుబల్లి మండలంలోని స్కూల్లో పాఠశాలల పరిస్థితి ఐసీయూలో ఉన్నట్లుగా ఉందని అయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎప్రీ చైల్డ్ రీడ్( ఇసిఆర్) ప్రోగ్రాంలో భాగంగా కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ శుక్రవారం విఎం బంజర లోని




మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ని సందర్శించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను, హాజరు పట్టికలను పరిశీలించారు. ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థుల చేత ఇంగ్లీష్ అక్షరాలను పదాలను, వాక్యాలను, బోర్డు మీద చూసి చదివించి అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణం పెంచడంలో విఫలం చెందిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాల పద్మావతి పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీస్ ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం ఎంఈఓ కార్యాలయంలో పెనుబల్లి మండలంలోని ముత్తుగూడెం, లింగగూడెం, వి ఎం బంజర్, టేకులపల్లి, తాళ్లపెంట, ఐదు కాంప్లెక్స్ ల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలతో రివ్యూ సమావేశం నిర్వహించారు. పెనుబల్లి మండలంలో ఎంపీస్కూలలో విద్యా ప్రమాణాల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా ప్రమాణాలు పెంచడంలో పూర్తి బాధ్యత తీసుకోవాలని అవసరమైతే ఎం ఎం ఎస్ గంట అదనపు సమయాన్ని కేటాయించి ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని అన్నారు. టీచర్ల కొరత ఉన్న పాఠశాలలలో సీఆర్పీలను వినియోగించుకోవాలని తెలిపారు. రిజిస్టర్లు కచ్చితంగా ఉంచాలని తెలిపారు. వారంలో ఒకటి రెండుసార్లు పాఠశాలలను తనిఖీచేయాలని నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయుల రిపోర్టులను అందజేయాలని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలోని విద్యా వ్యవస్థను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్క ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన ఫలితాలు చూపించాలని లేనిపక్షంలో ఎవ్వరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



# కొత్తగూడెం క్లబ్‌లో ఘనంగా ఉగాది సంబరాలు



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–**



స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. క్లబ్ సెక్రటరీ కోనేరు పూర్ణచందర్ రావు, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ వేడుకల్లో భాగ ంగా దేవరకొండ నాగ శర్మ సిద్ధాంతి 'ఉగాది పంచాంగ శ్రవణం' గావిం చారు. కొత్త ఏడాదిలో రాశిఫలాలు, గ్రహస్థితుల గురించి ఆయన సభ్యు లకు వివరించారు. అనంతరం నిర్వహించిన ఉగాది సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. క్లబ్ ప్రాంగణం అంతా పండుగ వాతావరణంతో కోలాహలంగా మారింది.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)–**



ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.రంజాన్ మాసంలో ముస్లింలు కఠిన ఉపవాస దీక్షలను పాటించి, ఈద్–ఉల్–ఫితర్ పండుగతో వాటిని ముగిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండి, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన కోరారు. జిల్లాలో శాంతి, సామరస్య వాతావరణాన్ని కొనసాగించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

# మద్దికొండలో వైభవంగా ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ

**–ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**

**అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –**





అశ్వారావుపేట మండలం మద్దికొండ గ్రామంలో శ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామస్తులు ఆయనకు ఘనస్వాగతం పలకగా, మెచ్చా నాగేశ్వరరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సుఖసంతో షాలతో ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాసాని నాగ శేష పద్మ–చంద్ర మోహన్ దంపతులు, తాటి కన్నారావు, మొడియం వెంకటేష్, ముత్యాలరావు, తాటి నాగరాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పార్టీ శ్రేణులు, గ్రామ పెద్దలు, భక్తులు ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణానికి డిజైన్లు సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**తెలంగాణ పబ్లిక్ స్కూల్ లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**






ఖమ్మం, సూర్య బ్యూరో : జిల్లా పరిధిలో ఎంపిక చేసిన 9 ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా అభివృద్ధి చేసేందుకు డిజైన్స్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి తెలంగాణ పబ్లిక్ స్కూల్ పై శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 9 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లలో ప్రస్తుత విద్యార్థుల సంఖ్య ఆధారంగా 1000, 800 మంది విద్యార్థులకు అవసరమైన తరగతి గదులను, మౌళిక వసతులు కల్పించేలా ప్రణాళిక చేయాలన్నారు. 9 పాఠశాలల లే ఔట్ లను పరిశీలించి జి+1 పద్ధతిలో అదనపు తరగతి గదులు, ల్యాబ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం, సంప్, కిచెన్, వాష్ రూమ్, ఇతర మౌళిక వసతుల కల్పనకు ప్లాన్ ను సిద్ధం చేయాలన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధి కోసం నిధులు నాబార్డ్ నుంచి వస్తాయని, నాబార్డ్ గైడ్ లైన్స్ కు అనుగుణంగా పాఠశాలలను అభివృద్ధి చేయాలని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ డిజైన్, ఉపయోగించే సామాగ్రి మంచి క్వాలిటీతో ఉండాలని, డిప్యూటీ సీఎం ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారని, ఈ అంశాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని అన్నారు. పబ్లిక్ స్కూల్స్ లో ఎంట్రీ గేట్, పార్కింగ్ ఏరియా, వివిధ భవనాలకు వెళ్లేందుకు మార్గాలు, ల్యాండ్ స్కేపింగ్, ప్రీ స్కూల్ బ్లాక్, గ్రౌండ్, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ వంటి వివిధ అభివృద్ధి పనులతో కూడిన డిజైన్లు ప్రతి పాఠశాలకు రెండు నుంచి 3 వరకు అందించాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ డిజైన్ మాదిరిగా పబ్లిక్ స్కూల్స్ కు కామన్ డిజైన్ తయారు చేయాలని, ప్రతి పాఠశాలకు క్షేత్రస్థాయిలో అవసరమైన మేర చిన్న, చిన్న మార్పులు చేసుకునే ఆస్కారం ఉంటుందని, ప్రతి తరగతి గదిలో మంచి వెలుతురు, గాలి వచ్చే విధంగా డిజైన్ చేయాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత మండలంకు సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షిస్తూ నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా చూడాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 9 పబ్లిక్ స్కూల్స్ ను తహసిల్దార్ పరిశీలించి అవసరమైన ల్యాండ్ సర్వే చేయించి, అందుబాటులో ఉన్న పాఠశాల భూమి సరిహద్దులు ఫిక్స్ చేయాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లా పరిధిలో గుర్తించిన 9 పాఠశాలకు స్పోర్ట్స్ గ్రౌండ్, టాయిలెట్స్, అదనపు తరగతి గదులు, ప్రీ ప్రైమరీ సెక్షన్ వంటి వసతులతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. 9 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ సంబంధించి అభివృద్ధి పనుల కోసం స్కెచ్ లేఔట్ ప్లాన్స్ ఫైనల్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం ఆర్కిటెక్చర్ రూపొందించిన పలు ప్రణాళికలను కలెక్టర్ పరిశీలించి తుది డిజైన్ తయారి కోసం పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సంబంధిత పాఠశాలల హెడ్మాస్టర్లు, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. వెంకట్ రెడ్డి, ఈఈ మహేష్ బాబు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా సమన్వయకర్త సతీష్**



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల 108 అంబులెన్స్ వాహనాన్ని శుక్రవారం జిల్లా సమన్వయకర్త సతీష్ తనిఖీ చేశారు. వాహనంలోని పరికరాలను వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు అలాగే వాహనం మరమ్మలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 108 సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది పరమ సునీల్ కుమార్, ఈఎంటి భాగ్యమ్మ, ఆకాశ్,శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

# అరకొరగా మైనారిటీ బడ్జెట్

**- మైనారిటీ డిక్లరేషన్ వాగ్దానాలకే పరిమితం**

**- కొత్త పథకాల ఊసేలేదు...**

**-మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యండీ యాకూబ్ పాషా ధ్వజం**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం నాడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనారిటీలకు అరకొరగా నిధులను కేటాయించడం దురదృష్టకరమని మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యండీ. యాకూబ్ పాషా శుక్రవారం నాడు ఒక ప్రకటనలో మండిపడ్డారు. గత యేడాది బడ్జెట్లో మైనారిటీలకు రూ 3,591 కోట్లు కేటాయించగా, ఈ యేడాది కేవలం రూ 3,769 కోట్లను కేటాయించడం బాధాకరమన్నారు. గత యేడాది బడ్జెట్లో మైనారిటీలకు 'రాజీవ్ యువ వికాసం పథకం' క్రింద రూ 840 కోట్లు కేటాయిస్తూ, ప్రకటించి ఆన్లైన్లో నిరుద్యోగుల నుండి దరఖాస్తులను కూడా స్వీకరించి ఒక్క నిరుద్యోగ మైనారిటీకి కూడా ఋణం అందజేయలేదన్నారు. ఎన్నికలకు ముందు మైనారిటీ డిక్లరేషన్ లో భాగంగా అధికారంలోకి రాగానే మైనారిటీలకు ఉప ప్రణాళికతో పాటు మైనారిటీల సంక్షేమ బడ్జెట్ 4 వేల కోట్లు పెంచుతామని, నిరుద్యోగ మైనారిటీ యువత మరియు మహిళలకు రాయితీ రుణాలను సులభతరం చేయడానికి ప్రతి యేటా వెయ్యి కోట్లు ఇస్తామని, ఇమామ్, మౌజన్ లకు రూ 10 వేల నుండి రూ 12 వేలకు పెంచుతామని ప్రకటించారని, రాష్ట్ర వ్యాప్తంగా 44 లక్షల మంది ముస్లిం జనాభా ఉంటే అందులో కేవలం 4.5 లక్షల నిరుపేదలకు తూ..తూ..మంత్రంగా"రంజాన్ గిఫ్ట్ ప్యాక్లు " అందించి చేతులు దులుపుకొన్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మైనారిటీలకు విధ్యా, ఉపాధి, సంక్షేమ రంగాల్లో తగు ప్రాతినిద్యం కల్పించి మైనారిటీ బడ్జెట్ ను పెంచాలని కోరారు.



# కమ్యూనిజం స్ఫూర్తితో ఠాను నాయక్ చేసిన పోరాటం ఆదర్శనీయం

**-గిరిజనుల అభివృద్ధి కోసం సిపిఐ పార్టీ కట్టుబడి ఉంది**

**-జాటోత్ ఠాను నాయక్ విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తాం**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-గడిల పాలనకు వ్యతిరేకంగా విసునూర్ దేశముఖ్ దొరల పాలనకు, నిజాం నవాబు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జాటోత్ టాను నాయక్ చేసిన పోరాటం ఆదర్శనీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ అన్నారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్ లో జాటోత్ ఠాను నాయక్ 77వ వర్ధంతి కార్యక్రమాన్ని గిరిజన లంబాడి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న వారు ముందుగా జాటోత్ ఠాను చిత్రపటానికి జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్ట్ ఉద్యమ స్ఫూర్తితో ఎన్నో పోరాటాలు చేసిన ఠాను నాయక్ కోసం చరిత్రలో ఒక పేజీ ఉంటుందని, సాయుధ పోరాటంలో ఎందరో అమరులయ్యారని కానీ ఠాను నాయక్ కుటుంబంలో 4 గురిని కోల్పోయిన మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగిన ఘనత తెలంగాణ మరిచిపోదన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం దుశ్చర్యలను ఎదురించి రజాకార్ల తుపాకీ గుళ్ళకి వెనక్కి తగ్గని గొప్ప పోరాట వీరుడు ను ఠాను నాయక్ అని, నల్లా నర్సింహులు, మల్లు స్వరాజ్యం, భీంరెడ్డి, నర్సింంహారెడ్డి తో కలిసి జాటోత్ ఠాను నాయక్ నాయక్ వీరోచిత పోరాటం చేశారన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో నిజాం పాలనకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసి ప్రజలకు న్యాయం చేసిన జాటోత్ ఠాను నాయక్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని సాబీర్ పాషా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన లంబాడి సంఘాల జేఏసీ నాయకులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, రమేష్ నాయక్, జుంకీలాల్ నాయక్, ప్రసాద్ నాయక్, లచ్చు నాయక్, సురేష్ నాయక్, పూర్ణచందర్ నాయక్, ఉపేందర్ నాయక్, హరిలాల్ నాయక్, రవి నాయక్, భాను ప్రసాద్ నాయక్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం నుండి తిరుపతికి ప్రత్యేక రైలు ప్రవేశపెట్టాలి

**-బెల్గావి ఎక్స్ ప్రెస్ ను తక్షణమే పునరుద్ధరించాలి**
**-సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డిఆర్‌యూసిసి మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి**

కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)-భద్రాద్రి పుణ్యక్షేత్రం ప్రాంతమైన మణుగూరు కొత్తగూడెం నుండి తిరుపతికి ప్రత్యేక రైలు నడపాలని గతంలో రైల్వే అధికారులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డి ఆర్ యూ సి సి మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్.. భద్రాచలం రోడ్ డివిజనల్ ఏరియా ఆఫీసర్ రాజేంద్ర ప్రసాద్ ని కలిసి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైల్వే సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి



సమస్యలను వివరిస్తూ...గతంలో కరోనా నేపథ్యంలో రద్దుచేసిన బెల్గావి ఎక్స్ప్రెస్‌ను మరియు మణుగూరు టు కాజీపేట ప్యాసింజర్ రైలును తక్షణమే ప్రజల రవాణా దయనందిన రోజువారి కార్యక్రమాలు సౌకర్యం కోసం తక్షణమే ప్రవేశపెట్టాలని విన్నవించారు. కొత్తగూడెం నడిబొడ్డున ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న రాజీవ్ పార్క్, ఎన్జీవోస్ కాలనీ, ప్రగతి మైదాన్ కువెళ్లే దారిలో, గత ఎన్నో ఏండ్లుగా ఉన్న నడక దారి మార్గాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని చెప్పారు.కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చాలా నత్తనడక నడుస్తున్నాయని అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు ప్రయాణికులకు సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఆకుల సుధాకర్, సుందర్ లాల్ కోరి, బ్యాండ్ వెంకటరమణ, మహంకాళి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత విశ్వాసంలో సగ భాగం

**– జమాతే ఇస్లామీ హింద్ నేత షేక్ అబ్దుల్ బాసిత్**

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- స్వచ్ఛత, విశ్వాసంలో సగభాగం నీరు, మానవాళికి దేవుడు ఇచ్చిన గొప్ప వరమని దానిని అపరిశుభ్రం చేయరాదని జమాత్ ఇస్లామీ హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడారు.నడిచే దారిలో, చెట్ల నీడలో, ప్రవహించే నీళ్లలో మల మూత్ర విసర్జన చేయడం మహా పాపం అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారన్నారు.రంజాన్ మాసం చివరి శుక్రవారం "జుమ్మతుల్ విదా" సందర్భంగా చుంచుపల్లి మండలం, రుద్రంపూర్ గ్రామపంచాయతీ లోని" మస్జిద్ ఎ ఖుభా" ఏర్పాటు అయిన కార్యక్రమంలో



ఆయన మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న ప్రదేశాలను అపరిశుభ్ర పర్చడం ముఖ్యంగా ప్రాణ కోటికి మూలాధారమైన నీటిని కలుషీతం చేయడం, ఆరాధనలు ఇతరులకు చూపడానికి ప్రదర్శన కోసం చేయడం మహా పాపం అని ఇస్లాం బోధిస్తుందన్నారు.భారత దేశం భిన్నత్వంలో ఏకత్వం కల దేశం అని, ఇక్కడ ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా వారి వారి ఆరాధనలు చేసుకోవాలి అని అన్నారు.మీ చేతల ద్వారా, మీ చేష్టలతో చివరికి సైగలతో సాటి మానవాళికి నష్టం కష్టం కలిగించ రాదని అల్లాహ్ సెలవిచ్చాడు అని తెలిపారు.నెల రోజుల ఉపవాస దీక్ష తో అలవర్చుకున్న మంచి మానవతా విలువలు మిగతా పదకోండు నెలలు ఆచరించి సమాజంలో ఆచరణలో చూపాలని కోరారు.మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.అలాగే మనసులో కల్మషం, ఈర్ష్య, ద్వేషం, పగప్రకోపాల దరి చేరకుండా నివ్వకుండా ప్రేమానురాగాలు పంచుతూ పరస్పరం కలిసి మెలిసి జీవించాలని కోరారు.ఈ సందర్భంగా రంజాన్ నెల సొంతం మసీదు లో స్వచ్ఛంద సేవ చేసిన సోను బాయ్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ మౌలానా మజహర్,అధ్యక్షుడు అజీజ్ ఖాన్, షబ్బీర్, సోను బాయ్, రఫీ, మేనేజర్ అజ్వర్, మతీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి అనుబంధ కాంట్రాక్టు కార్మిక సంఘం ఏర్పాటు




**- కార్పొరేట్ ఏరియా ఇంచార్జ్ గా "సందీప్" నియామకం**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో ప్రాంతీయ గుర్తింపు సంఘంగా ఉన్న ఐఎన్‌టియుసి అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్‌కు కాంట్రాక్ట్ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో అన్ని ఏరియాలలో ఆ కాంట్రాక్ట్ కార్మిక సంఘానికి నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ క్రమంలో కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాకు ఇన్చార్జిగా జి.సందీప్ కుమార్‌ను నియమించడం జరిగింది. ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఒక్కొక్క ఏరియాకు ఇన్చార్జీలను నియమిస్తూ అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీలను జారీ చేశారు. కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాకు జి సందీప్ కుమార్ ను నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల కాపీని సీనియర్ నాయకులు కనుకుంట్ల కుమార్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి రీజనల్ ఇంచార్జ్ కె. ఆల్బర్ట్ శుక్రవారం సందీప్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కనుకుంట్ల. కుమార్, ఐఎన్టీయూసీ నాయకులు ఆల్బర్ట్ మాట్లాడుతూ కార్మికులకు అండగా ఐఎన్ టియుసి జెండా నిలుస్తుందని పేర్కొన్నారు. అయితే సింగరేణి చరిత్రలోనే కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి లాభాల వాటా అందించిన చరిత్ర ఐఎన్‌టియుసి కే దక్కుతుందన్నారు. తమ కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు. సంజీవ్ రెడ్డి నాయకత్వం లో, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో సింగరేణి లో కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటాగా రూ .5,000 అందించిన ఘనత, ఐఎన్‌టియుసి కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. అయితే ఈ ఆర్థిక సంవత్సరం ఇప్పటికే కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణిలో లాభాల వాటాలో మరో రూ 500 పెంచి రూ 5,500 ఇచ్చే విధంగా. సీఎం. రేవంత్ రెడ్డి చొరవు తీసుకోవడమే కాకుండా అంద చేయడం జరిగిందన్నారు.అయితే రాబోయే రోజులలో ముఖ్యమంత్రి సహకారంతోపాటు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వేతనాలు ఇప్పించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో ఘనంగా ఉగాది ఉత్సవాలు

- ఎన్.వికే శర్మచే పంచాంగ శ్రమణం
- శ్రీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సింగరేణి ప్రధాన వైద్యశాలలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు బియ్యం వచ్చి నాయకులు మాధవ నాయక్ పర్యవేక్షణలో ఘనంగానిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కిరణ్ రాజ్ కుమార్, నిర్మల కిరణ్ రాజ్ హాజరయ్యారు. అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉష అదేవిధంగా డా. నాగరాజు,డా. మాలతి , అలాగే ప్రధాన వైద్యశాలలో సేవలందిస్తున్న ఇతర వైద్యులు, ఫార్మసిస్టులు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఎక్స్-రే టెక్నీషియన్లు, వార్డ్ అసిస్టెంట్లు, మినిస్ట్రియల్ సిబ్బంది పాల్గొన్నారు. అంతేగాక కాంట్రాక్ట్ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా గౌరవనీయులు ఎం.వి.కె. శర్మ పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీ శర్మని ఘనంగా సన్మానించారు. తరువాత ప్రసంగిస్తూ అందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పండుగ ప్రత్యేకతను, షడ్రుచుల ప్రాముఖ్యతను వివరించారు.అలాగే ఈ సంవత్సరం మొత్తం వైద్యశాలలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రోగుల పట్ల మరింత శ్రద్ధతో, బాధ్యతతో సేవలందిస్తూ, కార్మికులకు ఉత్తమ వైద్య సేవలు అందించాలని, వారి ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.

# కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ లాన్ టెన్నిస్ టోర్నమెంట్ లోసింగరేణి విజయ పతాకం

**– మూడు బంగారు పథకాలు కైవసం చేసుకున్న సింగరేణి**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- మహానది కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎంసీ ఎల్) ఆధ్వర్యంలో ఒడిస్సాలోని సంబల్ పూర్‌లో ఈ నెల 16 నుండి 18వ తేదీ వరకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కోల్ ఇండియా స్థాయి లో లాన్ టెన్నిస్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో మొత్తం సిఐఎల్ నుండి 9 కంపనీలు పాల్గొన్న కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ లాన్ టెన్నిస్ టోర్నమెంట్ లో సింగరేణి సంస్థ 3 గోల్డ్ మెడల్స్‌ను సాదించినది. బి.సంజీవ్ ఓపెన్ పురుషుల సింగిల్స్ విభాగంలో, జే. శ్రీమన్నారాయణ వెటరన్ సింగిల్స్ విభాగంలో, వెటరన్ డబల్స్ విభాగంలో జి.మురళి కృష్ణ అండ్ జే. శ్రీమన్నారాయణ చెరొక గోల్డ్ మెడల్‌ని గెలుచుకొని కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి విజయ పతాకాన్ని ఎగురవేశారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణ రావులు ఈ టోర్నమెంట్ లో గోల్డ్ మెడల్స్ గెలుచుకున్న క్రీడాకారులను అభినందించారు.



సూర్య

# నిరాశాజనక బడ్జెట్



- ఖమ్మం జిల్లాకు ప్రత్యేక కేటాయింపులు ఏమీ లేవు
- సందిగ్ధంలో ఆరు గ్యారెంటీల అమలు
- సీతారామ ప్రాజెక్టు ఈ ఏడాదీ పూర్తయ్యే చాన్స్ లేదు
- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

2026-27 తెలంగాణ బడ్జెట్ రూ. 3,24,234 కోట్లపై సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్త కేటాయింపుల్లో భాగంగా ఖమ్మం జిల్లాకు దక్కే వాటా తప్ప ప్రత్యేక కేటాయింపులు ఏమీ లేకపోవటంపై మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లాకు చెందిన వారు కావడం, కేబినెట్లో మరో ఇద్దరు మంత్రులు కూడా ఖమ్మం జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఎంతో మేలు జరుగుతుందని ఆశించిన జిల్లా ప్రజానీకాన్ని ఈ బడ్జెట్ పూర్తి నైరాశ్యంలో ముంచిందని నున్నా పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బడ్జెట్ పై శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాన్ని సరిదిద్దుతున్నామని ఈ ప్రభుత్వం చెబుతున్నా, ఆచరణలో సంక్షేమం, అభివృద్ధికి ఈ బడ్జెట్ ఏమాత్రం సరిపోదని, ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తోందని, ప్రజల ఆశలను నిరాశపరిచేలా ఈ బడ్జెట్ ఉందని విమర్శించారు. తెలంగాణ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా, బడ్జెట్‌లో సరైన ప్రణాళిక లేదని, భారీ అప్పులపై స్పష్టత లేదని, ఇవి ప్రజలపై భారాన్ని పెంచుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్ కేటాయింపులు నామమాత్రంగా ఉన్నాయని, ముఖ్యంగా వ్యవసాయం, సంక్షేమ రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయని, ఇది ప్రగతికి ప్రతిబంధకంగా మారుతుందని అభిప్రాయపడింది."సూపర్ సిక్స్" గ్యారెంటీలపై అనుమానం నెలకొందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్‌లో తగినంత నిధులు కేటాయిం చలేదని, ఇది కేవలం మాయమాటల బడ్జెట్ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని గాడిలో పెడుతున్నామని చెబుతున్నప్పటికీ, ఆశించిన స్థాయిలో మార్పులు లేవని, 2026-27 బడ్జెట్ అంకెలకు మాత్రమే పరిమితమైందని విమర్శించారు. ఖమ్మం జిల్లా ప్రజల ఆకాంక్షలకు, వాస్తవిక అవసరాలకు ఈ బడ్జెట్ ఏమాత్రం అద్దం పట్టడం లేదని, బడ్జెట్ పద్దులు ప్రజలను మోసం చేసే విధంగా ఉన్నాయని విమర్శించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధికి రూ.196 కోట్లు ప్రతిపాదించారని పేర్కొన్నారు.

రవాణా, నీటిపారుదల, సంక్షేమ పథకాలకు రాష్ట్రవ్యాప్తంగా నిధులు కేటాయించినట్లు మంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. బడ్జెట్లో నీటిపారుదల రంగానికి రూ.24వేల కోట్లు కేటాయించినా సీతారామ ప్రాజెక్టుపై ప్రత్యేక ఊసు లేకపోవటంతో ఈ ఏడాది ఆ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యే స్థితి లేదని తెలిపారు. మున్నేరుపై ఆర్సీసీ వాల్ నిర్మాణానికి గత బడ్జెట్లలో రూ.690 కోట్లు కేటాయించారు. అందులో రూ.200 కోట్లకు పైగా ఖర్చు చేసి కొంత మొత్తం పనులు పూర్తి చేశారు. ఈ వర్షాకాలం నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రులు చెబుతున్నా దానికి ప్రత్యేక కేటాయింపులు అంటూ ఏమీ లేకపోవడంతో గోడ నిర్మాణం పూర్తవటంపై సందేహాలు నెలకొన్నాయ న్నారు. కాంట్రాక్టర్ కూడా బిల్లులు సకాలంలో అందడం లేదని పనులు నిలిపివేసిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. గత బడ్జెట్లో ఖమ్మం బైపాస్ రోడ్ లో మరో వంతెన నిర్మాణానికి రూ. 26 కోట్లు కేటాయి స్తున్నట్లు ప్రకటించారని ఇప్పటికీ ఆ బ్రిడ్జి నిర్మాణ ఊసులేదని పేర్కొన్నారు. దీన్నిబట్టి బడ్జెట్లో నిధులు కేటాయించటం... కేటాయించకపోవడం వృత్తి అంకెల గారడీ తప్ప మరొకటి కాదని విమర్శించారు.

# వాడపల్లికి డీలక్స్ బస్సు ప్రారంభం





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ సరి రామ్ ఆదేశాల మేరకు, ఖమ్మం 0డిపో మేనేజర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో భక్తుల కోరిక మేరకు ఖమ్మం నూతన బస్టాండ్ నుండి వాడపల్లి వరకు డీలక్స్ బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ బస్సు ప్రతి శుక్రవారం రాత్రి 8 గంటలకు ఖమ్మం నుండి బయలుదేరుతుందని అధికారులు తెలిపారు. వాడపల్లి లోని ప్రసిద్ధ దేవస్థానానికి వెళ్లే భక్తులకు ఈ సర్వీస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు. మరిన్ని వివరాలకు 9136446666 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. అలాగే ఆన్‌లైన్‌లో www.tgsrtcbus.in ద్వారా కూడా టికెట్లు బుక్ చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ముస్లిం సమాజానికి రంజాన్ శుభాకాంక్షలు



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్-రమదాన్) పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.దివ్య ఖురాన్ అవతరించిన పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు నియమనిష్ఠలతో ఉపవాస దీక్షలు చేసి పండుగను జరుపుక ుంటున్నారని చెప్పారు.ప్రపంచంలోని ముస్లింలందరూ శ్రద్ధాసక్తులతో జరుపుకునే ఈ పండుగ వారికి అతి ముఖ్యమైనదని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముస్లింల భద్రత, సంక్షేమం,సముద్ధరణకు పలు పథకాలు,కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారన్నారు.కేసీఆర్ అన్ని ధర్మాలను సమదృష్టితో చూసే గొప్ప లౌకికవాది అని,ఆయన పదేళ్ల పాలనలో మత సామరస్యం వెల్లివిరిసి గంగా జమున సంస్కృతికి రాష్ట్రం నిలయంగా మారిందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన మహమూద్ అలీని ఎమ్మెల్సీతో ఉప ముఖ్యమంత్రిని చేసి ప్రధానమైన హోం మంత్రిత్వ శాఖ కేటాయించారని గుర్తు చేశారు.మైనారిటీలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు గురుకుల పాఠశాలలను పెద్ద సంఖ్యలో ప్రారంభించి ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో విద్యనందించారని ఎంపీ వద్దిరాజు కొనియాడారు.అలాగే,బాల్య వివాహాలను నివారించడంలో భాగంగా అమ్మాయిల కోసం ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేశారని, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు లక్షా 116 రూపాయల చొప్పున ఉచితంగా అందించారన్నారు.విదేశాలలో ఉన్నత కోర్సులు చదువాలని ఆసక్తి కనబర్చే యువతకు విమాన టిక్కెటుతో పాటు 20లక్షల చొప్పున ఉపకార వేతనాలు అందజేయడం జరిగిందని ఎంపీ రవిచంద్ర వివరించారు.అనాథలైన పిల్లల కోసం నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపాన "అనీస్ ఉల్ గుర్బా"ఆశ్రమాన్ని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అధునాతన కట్టించారని చెప్పారు.అధునాతన ఇమాంలు,మౌజన్లకు 5వేల రూపాయల చొప్పున వేతనం ఇచ్చి కేసీఆర్ గౌరవించారని తెలిపారు.అజ్మీర్ హజ్రత్ ఖ్వాజా గరీబ్ నవాజ్ దర్గాకు ప్రతి ఏటా కేసీఆర్ చాదర్ సమర్పించే వారన్నారు.రంజాన్ సందర్భంగా పేద వర్గాల వారికి చీరలు, దుస్తులతో కూడిన "తోఫా"ప్యాకెట్లు పంపిణీ చేసే వారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఈ పండుగ సందర్భంగా ప్రార్థనా స్థలాలను మరమ్మత్తులు చేయించి ఆధునీకరించేందుకు కేసీఆర్ నిధులు మంజూరు చేసేవారన్నారు. ఏల్బీ స్టేడియంతో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా ఇఫ్తార్ విందు లు ఘనంగా ఏర్పాటయ్యేవని ఎంపీ రవిచంద్ర తెలిపారు.మహ్మద్ ప్రవక్త ప్రవచించిన ప్రేమ, శాంతి, సత్యం,సహనం,దయ, కరుణ బోధనలు ఆనాడు, ఈనాడు, ఏనాటికైనా ప్రపంచ మానవాళికి ఆచరణీయం, అనుసరనీయమని ఆయన వివరించారు. ఈద్-ఉల్-ఫితర్ పండుగను కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య ప్రశాంతంగా జరుపుకోవాల్సిందిగా ఎంపీ వద్దిరాజు తెలంగాణ ముస్లిం సమాజాన్ని కోరారు.

# కేటాయింపులు సరే ఖర్చు పైనే సంశయం

## -సిపిఐ నేత బాగం



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో భారీ గణాంకాలు నమోదయ్యాయి కానీ కేటాయి ంపుల వారీగా ఖర్చులపైనే సంశయం ఉందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. బడ్జెట్పై ఆయన స్పందిస్తూ అంకెలను ఘనంగా చూపించి ప్రజలను ఏమార్చే ప్రయత్నం ఉందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయని అప్పులతో కుంగిపోతున్న -రాష్ట్రంలో ఈ బడ్జెట్లో కేటాయించిన విధంగా అమలు చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. రూ.3.24 లక్షల కోట్ల బడ్జెట్లో వ్యవసాయ -రంగానికి కేవలం పది శాతం మాత్రమే అంటే రూ.32వేల కోట్లు మాత్రమే కేటాయించారని ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ రంగానికి తీరని -అన్యాయం జరిగిందన్నారు. అధికారంలోకి రాక ముందు చెప్పిన విధంగా బడ్జెట్లో కేటాయింపులు జరగలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు -సంబంధి ంచిన కేటాయింపులు కూడా అరకొరగానే ఉన్నాయన్నారు. పాత బిల్లుల చెల్లింపుకే కేటాయింపులు సరిపోతాయన్నారు. నిరుద్యోగ భృతి, మహిళలకు తులం బంగారం విషయాన్ని పట్టించుకోలేదన్నారు. రుణమాఫీ, రైతు బంధు, సంక్షేమం గురించి గొప్పగా చెప్పినప్పటికీ కేటాయింపు ఆ స్థాయిలో లేదని ఆయన అన్నారు. పింఛన్ పెంపుకు సంబంధించి ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్లుగా నాలుగు వేలకు పెంచేందుకు ఈ బడ్జెట్లో కేటాయింపులు లేవన్నారు. విద్య, వైద్యానికి కేటాయింపులు సరైన రీతిలో లేవని ఏడాది కాలంగా ప్రభుత్వం ఇచ్చిన -ఏ హామీకి సంబంధించి కేటాయింపులు లేవని హేమంతరావు తెలిపారు. బడ్జెట్పై ఎన్నో అంచనాలతో ఉన్న రాష్ట్ర ప్రజలకు భట్టి బడ్జెట్ -సంతృప్తిని ఇవ్వలేకపోయిందన్నారు. ప్రధానమైన వ్యవసాయం, విద్య, వైద్యం కేటాయింపులు ఆశించిన స్థాయిలో లేవని సంక్షేమం, అభివృద్ధి కూడా ఈ కేటాయింపుల ప్రకారం ఆశించిన స్థాయిలో జరగదని ఆయన తెలిపారు. మొత్తంగా అంకెలు గనం అమలు శూన్యమన్న రీతిలో బడ్జెట్ ఉందని ఇక అమలుపై అనేక సంశయాలు ఉన్నాయని హేమంతరావు తెలిపారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమితులైన

## -మహిళా నాయకురాలు రేగూరి వాసవి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ -**

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ పిలుపు ఇచ్చిన పార్టీకి లోబడి పని చేస్తా.ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రేగూరి వాసవి వెల్లడి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలుగా, కొరట్ల గూడెం మాజీ ఎంపీటీసీగా చేసిన సేవల ను గుర్తించి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమించిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ కులిపించినా పిలుపుకు లోబడి మహిళలను చైతన్య పరుస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ పిలుపుకు లోబడి చేసిన పార్టీ కార్యక్రమాల్లో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజలను చైతన్యపరిచేందుకు అధిష్టానం ఏ పిలుపిచ్చిన లోబడి పని చేస్తా అన్నారు.జిల్లా కార్యదర్శిగా నియమితులు కాటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత లు తెలియజేశారు.

# వ్యవసాయ యాంత్రిక పరికరాలు పంపిణీ

**కల్లూరు మార్చి20(సూర్య న్యూస్)**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వ్యవసాయ యాంత్రిక ఆధునిక పరికరాల పంపిణీ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు కల్లూరు వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు ఆధునిక పరికరాలను పంపిణీ చేసిన కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి. కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్, వేణుగోపాలస్వామి గుడి చైర్మన్ దారా రంగా , కల్లూరు తహసిల్దార్ పులి సాంబశివరావు ,ఏవో రూప తో కలిసి పంపిణీ చేశారు. ,వ్యవసాయ యాంత్రికరణ పథకం, 2020-26, 19 రోటవేటర్లు, 11 కల్టివేటర్స్,21, తైవాన్ ఫెయిర్, మొత్తం అమౌంట్ 14 లక్షల 7000, రూపాయల పరికరాలు అందజేశామని ఏవో రూప తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంతాన వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ దారా రంగా,కల్లూరు అప్పయ్య గుడి చైర్మన్ మాడిశెట్టి వెంకటేశ్వరరావు, టౌన్ అధ్యక్షులు ఎస్ కె ఉస్మాన్, పెద్దకోరుకోండి సర్పంచ్ దేవరపు నాగమణి, రాళ్లబంజార్ సర్పంచ్ రవీంద్ర నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఖమ్మంపాటి రాధా వీరస్వామి , భూక్యరాంబాయి , దాసరి సుధారాణి , కృష్ణం శెట్టి లక్ష్మీ కొండలరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దబోయిన శ్రీనివాసరావు, దేవవ రపు సత్యనారాయణ , దామల రాజు , పోట్రూ అర్జున్ రావు , వేము దినకర్ , ఉబ్బన ప్రభాకర్ రావు ,నోటి కృష్ణారెడ్డి , మట్టా రామకృష్ణ



,కాటేపల్లి కిరణ్ , తోట జనార్ధన్ , తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, మేకల రవి, శ్రీరామ్ , రామారావు సంగేపు, రాంబాబు , శంకర్ ,జంగా పిచ్చి రెడ్డి , లక్కిరెడ్డి ఏసు రెడ్డి, సతీష్ శర్మ , పొనుగుమాటి కమలాకర్ , పరిమి భరత్ ,పొన్నూరు వెంకటేశ్వరరావు , రేపాకుల రామకృష్ణ ,తోట సుబ్బారావు, రాజబోయిన శీను,సంపసాల వెంకటకృష్ణ , దామల సురేష్ , షేక్ అఫ్రోజ్,దారావత్ రవికుమార్, రవి , శీలం నాగిరెడ్డి , వాసు , నరసింహారావు , ఈ పాములపాటి మురళి, పాముల పాటి వెంకటేశ్వరరావు, గుగులోతు నాగరాజు , తదితరులు పాల్గొన్నారు

# పెడకంటిని సన్మానించిన స్వరూప రమేష్ దంపతులు



**కల్లూరు మార్చ్ 20 (సూర్య న్యూస్)**

మున్సిపాలిటీ 18 వ వార్డు కౌన్సిలర్ పెడకంటి కృష్ణయ్య (రామకృష్ణ) బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు సభ్యులు ఖమ్మంపాటి స్వరూప రమేష్ దంపతులు ఘనంగా సన్మానించారు. ఉగాది పండుగ పర్వదినం పురస్కరించుకుని గురువారం 18 వ వార్డు పరిధిలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కఓటర్ ని పకలరిస్తూ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్ బాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ వార్డు సభ్యులు ఖమ్మం పాటి స్వరూప రమేష్ తమ ఇంటికి వచ్చిన 18వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పెడకంటిని ఘనంగా సన్మానించి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కాటేపల్లి రజనీకాంత్, చారుగుండ్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్టీ పాటల నిర్వాహ కుడుపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని జమలాపురం గ్రామానికి చెందిన చిట్టి పాటల వ్యాపారి కొర్లకంటి రామచందర్రావు చిట్టీ పాటలు నిర్వహిస్తూ తాము కట్టిన డబ్బులు ఇవ్వకుండా తమను మోసం చేశాడని బాధితులు శుక్రవారం ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ లో ఎస్సై రమేష్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. ముందుగా బాధితులు అందరూ జమలాపురం లోని రామచంద్ర రావు ఇంటి ఎదుట రోడ్డుపై పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఎర్రుపాలెం పోలీసులు వచ్చి బాధితులతో మాట్లాడారు. ఎస్సై రమేష్ కుమార్ తెలిపిన వివరాలు జమలాపురం గ్రామానికి చెందిన చిట్టి పాటల నిర్వాహకుడు కొర్ల కంటి రామచంద్రారావు గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో చిట్టి పాటలు నిర్వహిస్తున్నారని గత కొన్ని నెలలుగా చిట్టీలు పాడుకున్న వారికి డబ్బులు ఇవ్వకుండా తిరుగుతున్నాడని బాధితులు ఫిర్యాదు చేశారని తెలిపారు. జమలాపురం చుట్టుప్రక్కల గ్రామాల సుమారు 90 మంది వ్యక్తుల ద్వారా సుమారు మూడు కోట్లు పైగా నగదు తీసుకొని వారికి అందుబాటులో లేకుండా



పారిపోయాడని వెంటనే రామచంద్రరావు ఆచూకీ కనిపెట్టి తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారని ఎస్సై తెలిపారు.ఇప్పటికే రామచంద్రరావు ఖమ్మం ఐపి డిక్లరేషన్ చేశాడని బాధితులు ఆరోపించారు. ఎలాగైనా అతని పేరుతో జమలాపురంలో ఉన్న వెంకటేశ్వర మినీ ఫంక్షన్ హాల్ ని రికవరీ చేసి తమకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు.బాధితుల పక్షాన గ్రామ సర్పంచ్ తుళ్లూరు నిర్మల కుమారి ఉపసర్పంచ్ చెట్టు పార్వతి పోలీస్ స్టేషన్ వచ్చారు.

# ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి



**కల్లూరు మార్చి20(సూర్య న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను గుర్తుచేసుకుంటూ, వాటిని నెరవేర్చే దిశగా ప్రస్తుత బడ్జెట్‌లో తగిన ప్రస్తావన చేసి, అనుగుణంగా నిధులు కేటాయించి న్యాయం చేయాలని కల్లూరు మున్సిపాలిటీకి చెందిన తెలంగాణ ఉద్యమకారులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ, తమ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం ద్వారా ఉద్యమకారులకు గౌరవం దక్కుతుందని పేర్కొన్నారు.ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, ఇండ్లు నిర్మాణం వంటి అంశాలపై సానుకూలంగా స్పందించిన విషయాన్ని వారు గుర్తుచేశారు. జిల్లావారీగా అర్హులైన ఉద్యమకారులను గుర్తించి, వారికి ఇళ్ల స్థలాలు మరియు గృహ నిర్మాణంలో సహాయం అందించాలనే నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.అయితే ఈ హామీలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, ప్రస్తుత బడ్జెట్‌లో స్పష్టమైన నిధులు కేటాయించి అమలు చేయాలని ఉద్యమకారులు కోరారు. ప్రత్యేక విధానంతో ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దోమతోటి పకీర్, ఉబ్బన కరుణాకర్, కర్నాటి అప్పిరెడ్డి, షేక్ హబీబ్, ఎండి అయూబ్, పెద్దబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పేరనున్న భూమిని సమానంగా పంచాలి

**- అన్నదమ్ముల సమస్యలోకి పొంగులేటిని, దయాకర్‌రెడ్డిని లాగొద్దు**

**- తండ్రి పేరనున్న భూమిని కాజేసేందుకు యత్నం**

**- మీడియా సమావేశంలో కొప్పుల రమేష్ అన్నదమ్ములు**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**




తల్లి పేరనున్న భూమిని ఆమె ఐదుగురు కొడుకులకు సమానంగా పంచాలని వారసులు కోరారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో కొప్పుల రమేష్, కొప్పుల నాగేశ్వరరావు, కొప్పుల జనార్దన్, కొప్పుల జైపాల్, కొప్పుల నాగేశ్వరరావు తండ్రి జైపాల్ కోరారు. ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెంకు చెందిన వారు మీడియాతో మాట్లాడుతూ తీర్థాల రెవెన్యూలోని760 సర్వే నెంబర్‌లో కొప్పుల పేరమ్మ పేరు మీద ఉన్న 4.13 కుంటలు వట్నట్ట భూమిని కొప్పుల రామారావు తన భార్య సుధారాణి పేరు మీద, ఎకరం ఒక కుంట మాగాణిని అతని కొడుకు ప్రపుల్లకుమార్ పేరు మీద దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తెలిపారు. ఇది తెలుసుకున్న రామారావు తల్లి వీరమ్మ దానిని రద్దు చేయించి, తన ఐదుగురు కొడుకులకు సమానంగా పంచాలని వీలునామా రాసిందని, అఫిడవిట్‌లో పేర్కొందనితెలిపారు. కొప్పుల పుల్లయ్య పేరు మీద ఉన్న 5 ఎకరాల 32 కుంటల భూమిని అక్రమంగారిజిస్రేష్టన్ చేయించుకునేందుకు రామారావు యత్నిస్తున్నాడని ఆరోపించారు. ఇది అన్నదమ్ముల, పాలెభాగాల సమస్య అని అన్నారు. ఇందులోకి అనవసరంగా మంత్రి పొంగులేటిని, ఆయనక్యాంప్ ఆఫీస్ ఇన్‌ఛార్జి దయాకర్‌రెడ్డిని లాగుతున్నారని, ఇది సరి కాదని పేర్కొన్నారు. తమ సమస్యకు, పొంగులేటికి, దయాకర్‌రెడ్డికి సంబంధం లేదని స్పష్టం చేశారు. మంత్రి అంటే గిట్టని వారు కొప్పుల రామారావు, జగదీష్‌తోటి రాజకీయంగా పూయాలని చూస్తున్నారని పేర్కొన్నారు.

తమ సమస్యను తామే పరిష్కరించకుంటామన్నారు. దీనికి రాజకీయం పూయవద్దని సూచించారు.

# ఖమ్మం గడ్డపై పేదల ఇళ్ల కూల్చివేత వెనుక భారీ కుట్ర

-311 మందికే ఇళ్లా,మిగిలిన పేదల మాటేమిటి?
- భూదాన్ భూముల్లో పేదలకు పక్కా ఇళ్లు నిర్మించాలి
-ఆరు గ్యారంటీలు 'సున్నా'.. కమీషన్లు 'మిన్న'
- ఖమ్మం నుంచే కాంగ్రెస్ పతనం ప్రారంభం
- బీజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు
- ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ఆందోళన
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కలెక్టర్‌కు బీజేపీ వినతి పత్రం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికొదిలేసి పేదల పాలిట శాపంగా మారిందని భారతీయ జనతా పార్టీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. ఖమ్మం గడ్డపై పేదల ఇళ్ల కూల్చివేత వెనుక భారీ కుట్ర దాగి ఉందని, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే ప్రభుత్వం ఈ దుర్మార్గానికి ఒడిగట్టిందని బీజేపీ ఆరోపించింది. శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన భారీ ఆందోళన కార్యక్రమం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలకు వేదికగా నిలిచింది. దివాళా తీసిన ఆర్థిక వ్యవస్థ, ఇళ్లు కోల్పోయి రోడ్డున పడ్డ నిరుపేదల ఆక్రందనల నడుమ ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ శ్రేణులు కదంతొక్కాయి. పార్టీ జెండాలు చేత పట్టి కాంగ్రెస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఆందోళన అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీఎత్తున కలెక్టర్ కు వెళ్లి నినాదాలు చేశారు.అనంతరం జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు.

**-పేదల ఇళ్లపై ప్రతాపం - పాలకుల కమీషన్ల దాహం**

పేదలు ఎంతో కష్టపడి తమ రక్తాన్ని చెమటగా మార్చి ఖమ్మం నగర సమీపంలోని భూదాన్ యజ్ఞ బోర్డు భూముల్లో నిర్మించుకున్న ఇళ్లను ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడంపై ఆందోళనకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో పేదల పొట్టకొట్టడం దారుణమని బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు మండిపడ్డారు. ఇళ్లను కూల్చివేసిన అనంతరం కేవలం 311 మందిని మాత్రమే అర్హులుగా చూపిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆడుతున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని, మరి మిగిలిన నిరుపేదల పరిస్థితి ఏమిటని వారు సూటిగా ప్రశ్నించారు. తక్షణమే భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

**-ఆరు గ్యారంటీలు సున్నా.. అవినీతి మిన్న**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, 420 కల్లబొల్లి హామీలతో ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చిందని బీజేపీ నాయకులు విమర్శించారు. పదవి చేపట్టి ఇన్నాళ్లవుతున్నా ఏ ఒక్క హామీని కూడా చిత్తశుద్ధితో అమలు చేసిన దాఖలాలు లేవని, రైతులు, మహిళలు, నిరుద్యోగులు, వృద్ధులకు ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలేసి నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు రాష్ట్ర ఆదాయ వనరుల విషయంలో ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు, వాస్తవాలకు పొంతన లేదని వారు ఎండగట్టారు. 2.3 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం, ప్రస్తుతం కేవలం 1.4 లక్షల కోట్లకు పరిమితం కావడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీయడానికి సంకేతమని విశ్లేషించారు. అప్పుల కోసం పాకులాడుతున్న ప్రభుత్వం, కాంట్రాక్టుల్లో 40 శాతం కమీషన్లకు ప్రాధాన్యత ఇస్తోందని సంచలన ఆరోపణలు చేశారు.

**-ఖమ్మం నుంచే కాంగ్రెస్ పతనానికి నాంది**

నిరుపేదల ఉసురు తగిలిన కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభమవుతుందని బీజేపీ నాయకులు జోస్యం చెప్పారు. పేదలకు న్యాయం జరిగే వరకు, ప్రభుత్వం తన హామీలను నెరవేర్చే వరకు తమ పోరాటం ఇక్కడితో ఆగిపోదని స్పష్టం చేశారు.





రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో బీజేపీ చేపడుతున్న ఈ ఆందోళన కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని, ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తికి ఇది అద్దం పడుతోందని వివరించారు. ఈ ప్రజా ఉద్యమానికి ఈటల రాజేందర్, బండి సంజయ్, కిషన్ రెడ్డి వంటి రాష్ట్ర అగ్రనాయకత్వం పూర్తి మద్దతు ఉందని, రేవంత్ రెడ్డి మెడలు వంచైనా ప్రజల హక్కులను కాపాడతామని హెచ్చరించారు.ఈ సందర్భంగా ధర్నా చౌక్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ కు చేరుకుని ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ, కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుల్లారావు యాదవ్, నాయకులు సున్నా రవికుమార్, రవిరాథోడ్,గుత్తా వెంకటేశ్వర్లు, మందడపు సుబ్బారావు,, రామ్మెట్టి నాగేశ్వరరావు, కుంచెం కృష్ణారావు, వక్కలంక సుబ్రమణ్యం, మేకల నాగేందర్, మంద సరస్వతి,రజిని రెడ్డి, ఏలూరి నాగేశ్వరరావు, మణి, ఇవి రమేష్, జ్వాల నరసింహారావు, గడిల నరేష్, పాల్గొన్నారు.

# 10 సం"లు బిఆర్ఎస్ పాలనలో ప్రజల సమస్యల పై పోరాటం

-శ్రమకు ఫలితం అందించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం
-జీవిత కాలం కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కట్టుబడి పని చేస్తా
-జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్ పర్సన్ గా బచ్చలకూరి నాగరాజు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యల పై కాంగ్రెస్ అధిష్టానం ఏ పిలుపు ఇచ్చిన కట్టుబడి పని చేస్తా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తా.ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్ పర్సన్ బచ్చలకూరి నాగరాజు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవను గుర్తించిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



కు కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా ఆనాడు పనిచేసామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి పని చేస్తానని వెల్లడించారు .కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా స్పోక్ పర్సనల్ గా నియమితులు కాటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.

# "కృతజ్ఞతా అభినందనలు"

**-ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా శీలం బ్రహ్మారెడ్డి,-హర్షం వ్యక్తం చేస్తున్న బత్తులపల్లి గ్రామ ప్రజలు**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 20 :**



దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ బలోపేతం కోసం అంకిత భావంతో పనిచేస్తున్న మా కుటుంబానికి తగిన గుర్తింపునిస్తూ, నాకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు పార్టీ అగ్రనాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా నా నియామకానికి సహకరించి, నాపై నమ్మకం ఉంచిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రులు మల్లు భట్టి విక్రమార్క కి,రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ కి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ కి పేరుపేరునా నా ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నాయకుల మార్గదర్శకత్వంలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి నా చాయ శక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

# ద్విచక్ర వాహనాల చోరీ కేసుల్లో ఏడుగురు నిందితులు అరెస్టు

**-11 లక్షల విలువ చేసే 17 ద్విచక్ర వాహనాలు స్వాధీనం..**

**-వివరాలు వెల్లడించిన టౌన్ ఏసిపి రమణమూర్తి**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడిన నిందుతులను ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు ఆధ్వర్యంలో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు.

**ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం...**ఖమ్మం 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన మోటార్ సైకిల్ దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులకు శుక్రవారం వాహన తనిఖీలలో అనుమానా స్పదంగా తిరుగుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా, ఖమ్మం,మహబూబాబాద్, సూర్యాపేట ప్రాంతాలలో గత కొన్ని నెలలుగా మోటార్ సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించారు.ఈ కేసులో మొత్తం 7 మంది నిందితులను అరెస్ట్ చేయగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారని, నిందుతుల నుండి పలు మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులు దొంగతనం చేసిన మోటార్ సైకిళ్ళను తక్కువ ధరలకు మెకానిక్స్, ఇతర వ్యక్తులకు అమ్ముతూ వచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైందని, పోలీసులు నిందితుల నుండి దొంగిలించిన (17) వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసులో మరికొందరు రిసీవర్లను గుర్తించి




వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకునే చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు.

**అరెస్ట్ అయిన నిందితులు:** 1.కొండమీద యోగీశ్వర్ ఏ యోగీ 19 సం, స్టూడెంట్ మామిళ్ళగూడెం, ఖమ్మం,2.మేడ సాయి కుమార్ 27 సంలు, కమాన్ బజార్, ఖమ్మం,3.మరో నలుగురు మైనర్లు.

**రిసీవర్లు:** 1. ముద్దంగుల నరేష్, 28ఏతీం, తీగల బంజర, కొనిజెర్ల, ఖమ్మం. (అరెస్ట్),2. షేక్ హరీఫ్, 28ఏతీం, తీగల బంజర, కొనిజెర్ల, ఖమ్మం. (పరారీ లో ఉన్నాడు), 3. సునావత్ వినోద్, 30ఏతీం, తీగల బంజర, కొనిజెర్ల, ఖమ్మం. (పరారీ లో ఉన్నాడు)